1st Year Happy Work Anniversary.

షణ్ముఖ
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 154 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 18 ఏప్రిల్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 154 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 18 April 2025 PAGES : 8 PRICE : 3/-


## అమరావతి పర్యటన.. ప్రధాని మోదీ షెడ్యూల్ ఖరారు

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 17)

రాజధాని అమరావతి నిర్మాణాల పునః ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ షెడ్యూల్ ఖరారైంది. మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ఆయన ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం.. సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఎంపిక చేసింది. అక్కడి నుంచే పనుల పునః ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీని కూడా ప్రభుత్వం నియమించింది. భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. %మరోవైపు ఈ కార్యక్రమానికి 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మిగతా 2లో



## రాష్ట్రపతికి సుప్రీంకోర్టు ఆదేశాలు...

- 'అణు క్షిపణి' అంటూ ఉపరాష్ట్రపతి ఘాటు వ్యాఖ్యలు
- ఇటీవల బిల్లుల ఆమోదంపై రాష్ట్రపతికి గడువు విధిస్తూ సుప్రీం తీర్పు
- న్యాయవ్యవస్థపై ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ విమర్శలు
- రాష్ట్రపతిని కోర్టులు ఆదేశించలేవని, ఆర్టికల్ 142 దుర్వినియోగమవుతోందని వ్యాఖ్య
- ఢిల్లీ హైకోర్టు జడ్జి నివాసంలో నగదు పట్టివేత కేసు దర్యాప్తు జాప్యంపై ప్రశ్నలు
- న్యాయమూర్తులపై ఎఫ్ఐఆర్ నమోదుకు ప్రత్యేక విధానాన్ని తప్పుపట్టిన ఉపరాష్ట్రపతి



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 17)

భారత ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ న్యాయవ్యవస్థ పనితీరుపై, సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన కొన్ని తీర్పులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రపతి, గవర్నర్‌లు బిల్లులను ఆమోదించడానికి సుప్రీంకోర్టు గడువు నిర్దేశించడాన్ని, అలాగే ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నివాసంలో భారీ నగదు పట్టుబడిన ఘటనపై దర్యాప్తు జరుగుతున్న తీరును ఆయన బహిరంగంగా ప్రశ్నించారు. రాజ్యసభ ఇంటర్న్‌ల ఆరవ బ్యాచ్‌ను ఉద్దేశించి ప్రసంగించిన ధన్‌ఖడ్, ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ, రాష్ట్రపతికి కోర్టులు ఆదేశాలు జారీ చేసే పరిస్థితి ఉండకూడదని అన్నారు. "రాజ్యాంగాన్ని పరిరక్షిస్తానని, సంరక్షిస్తానని, కాపాడతానని ప్రమాణం చేసిన రాష్ట్రపతి అత్యంత ఉన్నత స్థానంలో ఉంటారు. అలాంటిది ఇటీవల ఒక తీర్పు ద్వారా మిగతా 2లో

## వక్ఫ్ చట్టం-2025ను సవాల్ చేస్తూ 72 పిటిషన్లు...



**వక్ఫ్ బిల్లును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో 72 పిటిషన్లు**
**సమాధానం చెప్పేందుకు వారం రోజుల గడువు కోరిన కేంద్రం**
**తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తులు డీనోటిఫై చేయబోమని తెలిపిన కేంద్రం**

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 17)

వక్ఫ్ సవరణ చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. వక్ఫ్ బిల్లును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో 72 పిటిషన్లు దాఖలయ్యాయి. వక్ఫ్ బిల్లుపై సమాధానం చెప్పేందుకు కేంద్రం వారం రోజుల గడువు కోరడంతో న్యాయస్థానం అంగీకరించింది. తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబోమని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. అప్పటివరకు వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించవద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు మే 5వ తేదీకి వాయిదా వేసింది.

## ఇక ఖాళీ చేయ్
### పాక్‌కు భారత్ స్ట్రాంగ్ కౌంటర్



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 17)


కశ్మీర్ గురించి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ చేసిన వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. చట్టవిరుద్ధంగా ఆక్రమించిన భూభాగాన్ని ఖాళీ చేయడమే కశ్మీర్ తో దాయాదికి ఉన్న సంబంధమని స్పష్టం చేసింది. "విదేశీ భూభాగం జీవనాడి ఎలా అవుతుంది..? కశ్మీర్ భారత భూభాగం" అని తేల్చిచెప్పింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడారు.

రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ మాట్లాడుతూ.. "కశ్మీర్ విషయంలో మా వైఖరి సరైనది. ఆ ప్రాంతం మా జీవనాడి. దానిని మేం మర్చిపోలేం" అని వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే భారత్ స్పందన వచ్చింది. ఈ అంశంలో మనదేశం ఎప్పటికప్పుడు తన వైఖరిని బలంగా వినిస్తోంది. పాక్ ఆక్రమిత కశ్మీర్ లేకుండా జమ్మూకశ్మీర్ అసంపూర్ణమని గతంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. పొరుగుదేశం అక్కడ ఉగ్రవాద శిక్షణ శిబిరాలు నడిపిస్తోందని ఆరోపించారు. పాకిస్థాన్‌కు పీవోకే విదేశీ భూభాగం అవుతుందే తప్ప మరొకటి కాదని అన్నారు. అందుకే ఆ ప్రాంతంలో ఉగ్రవాద వ్యాపారాన్ని సాగిస్తోందన్నారు. ఇటీవల ఐరాస వేదికగా భారత్ ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. ఐక్యరాజ్యసమితిలో శాంతి పరిరక్షణ సంస్కరణలపై జరుగుతున్న చర్చల్లో జమ్మూకశ్మీర్‌పై అనవసర ప్రస్తావన తీసుకొచ్చిన దాయాదికి న్యూదిల్లీ గట్టిగా చురకలంటించింది."భారత కేంద్రపాలిత ప్రాంతమైన కశ్మీర్‌పై పాకిస్థాన్ ప్రతినిధి మరోసారి అనవసర వ్యాఖ్యలు చేశారు. ఇలా పదేపదే ఈ అంశాన్ని లేవనెత్తడం వల్ల వారు చేసే చట్టవిరుద్ధ వాదనలు నిజమైపోవు. ఇలాంటి ప్రయత్నాలతో వారు ప్రోత్సహిస్తున్న మిగతా 2లో

## మా కూటమి ప్రభుత్వానికి సహకరించండి

బ్యాంకర్స్ కు మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపు
మంత్రి నాదెండ్ల అధ్యక్షత బ్యాంకర్స్ తో సమావేశం
రేషన్ కోసం ప్రజలు ప్రతి నెలా ఎదురుచూస్తున్నారని వెల్లడి
రేషన్ అవసరమైన ప్రజలకు, రైతులకు బ్యాంకర్లు అండగా ఉండాలని విజ్ఞప్తి

2



## స్మితా సబర్వాల్‌కు నోటీసులపై స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు

స్మితా సబర్వాల్ పోస్టుపై చట్ట ప్రకారం వెళతామన్న మంత్రి
సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తామన్న శ్రీధర్ బాబు
రాష్ట్ర బీజేపీ నేతలు ఇచ్చిన సమాచారంతో మోదీ మాట్లాడారన్న మంత్రి



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 17)

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన పోస్టుపై చట్టప్రకారం తాము ముందుకు వెళతామని మిగతా 2లో

## అమరావతికి వస్తున్న మోదీ...

ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన తర్వాతే రావాలన్న షర్మిల
అమరావతికి మోదీ చేసిన సాయం చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి మాత్రమేనన్న షర్మిల
ఇప్పుడు మళ్లీ సున్నం కొట్టడానికి వస్తున్నారని విమర్శ
హామీలన్నీ బుట్ట దాఖలు చేసి ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారని ప్రశ్న




(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 17)

ప్రధాని మోదీ మే 2న అమరావతిలో పర్యటించనున్న సంగతి తెలిసిందే. రాజధాని అమరావతి పునఃనిర్మాణ పనులను ఆయన ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతికి మోదీ చేసిన సాయం చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి మాత్రమేనని ఆమె అన్నారు. ఆనాడు గాలి మోటార్లో తిరిగి ఆంధ్రుల నెత్తి మీద మట్టి కొట్టారని... ఇప్పుడు మళ్ళీ సున్నం కొట్టడానికి వస్తున్నారని విమర్శించారు. చివరకు ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక అమరావతిని 'మోదీ శంకుస్థాపనల ప్రాజెక్ట్' కింద మార్చేశారని మండిపడ్డారు. ఎక్స్ వేదికగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.రాజధాని నిర్మాణంపై బీజేపీ చేస్తున్నది ఘరానా మోసమని షర్మిల అన్నారు. ఏపీకి బీజేపీ ద్రోహం మిగతా 2లో

## ఏపీలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ

ఇటీవలే ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం
తాజాగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదంతో గెజిట్‌ను జారీ
ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభాదేవి ఉత్తర్వులు

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 17)

రెండు రోజుల కిందట ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గీకరణకు సంబంధించిన ముసాయిదా ఆర్డినెన్స్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. మిగతా 2లో

## హైకోర్టులో మిథున్ రెడ్డికి కొంత ఊరట, కొంత ఎదురుదెబ్బ

ఏపీ లిక్కర్ స్కామ్ కేసు
సిట్ విచారణకు మిథున్ తరపు న్యాయవాదులను అనుమతించిన హైకోర్టు
ఆడియో, వీడియో రికార్డింగ్ కు ఆదేశాలివ్వాలన్న అభ్యర్థనను తిరస్కరించిన న్యాయస్థానం



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 17)

ఏపీ లిక్కర్ స్కామ్ లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏపీ హైకోర్టులో కొంత ఊరట, కొంత ఎదురుదెబ్బ తగిలింది. మద్యం కుంభకోణం కేసుకు సంబంధించిన రేపు ఉదయం తమ ముందు విచారణకు హాజరుకావాలంటూ సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో ఏపీ హైకోర్టులో మిథున్ రెడ్డి వేసిన పిటిషన్ పై ఈరోజు విచారణ జరిగింది. తనను న్యాయవాదుల సమక్షంలో విచారించాలనే మిథున్ రెడ్డి విన్నపం పట్ల హైకోర్టు సానుకూలంగా స్పందించింది. విచారణ అధికారులు చేయి చేసుకుని, దుర్భాషలాడే ప్రమాదం ఉందని మిథున్ రెడ్డి కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో, విచారణ సమయంలో మిథున్ తరపు న్యాయవాదులను సిట్ కార్యాలయంలోకి అనుమతించాలని కోర్టు ఆదేశించింది. అయితే, విచారణకు న్యాయవాదులు ఆటంకం కలిగించవద్దని తెలిపింది. విచారణ సందర్భంగా ఆడియో, మిగతా 2లో

## మొదటిపేజీ తరువాయి

# అమరావతి పర్యటన.. ప్రధాని మోదీ షెడ్యూల్ ఖరారు

కె.విజయానంద్, పర్యటన నోడల్ అధికారి వీరపాండ్యన్ అధికారులను ఆదేశించారు. ప్రజలు, ప్రముఖులు సభా ప్రాంగణానికి చేరుకునేలా 9 రహదారులను గుర్తించామని వెల్లడించారు. ఆయా రహదారులపై ఎక్కడా వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ఇక ఖాళీ చేయ్

## పాక్‌కు భారత్ స్ట్రాంగ్ కౌంటర్

సీమాంతర ఉగ్రవాదాన్ని సమర్థించుకోలేరు. జమ్మూకశ్మీర్ ఇప్పటికీ, ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. ఈ ప్రాంతంలోని కొంత భూభాగం ఇప్పటికీ పాక్ ఆక్రమణలోనే ఉంది. దాన్ని ఖాళీ చేయాల్సిందే" అని ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ హితవు పలికారు.

**ఆ అపఖ్యాతి పాక్ సొంతం..**

"ప్రపంచ ఉగ్రవాద కేంద్రంగా పాకిస్థాన్ గడించిన ఖ్యాతి.. ఆ దేశం ఎంత ప్రయత్నించినా పోదు. ఉగ్రదాడులకు పాల్పడినవారిని ఆ దేశం ఇప్పటికీ కాపాడుతోంది. ముంబయి ఉగ్రదాడుల కుట్రదారు తహవ్వుర్ రాణా అప్పగింత ఆ విషయాన్ని పాక్‌కు గుర్తుచేస్తుంది" అని అని జైస్వాల్ అన్నారు. అలాగే ఆర్థిక నేరగాడు మెహుల్ ఛోక్సీ (%ఖలినీతిజి ృనీళిదిరీరి%)ని బెల్జియం పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. "మన అప్పగింత అభ్యర్థన మేరకు ఛోక్సీ అరెస్టయ్యారు. అతడిని భారత్‌కు తీసుకొచ్చే విషయంలో బెల్జియం ప్రభుత్వంతో కలిసిపనిచేస్తున్నాం" అని తెలిపారు.

## రాష్ట్రపతికి సుప్రీంకోర్టు ఆదేశాలు...

రాష్ట్రపతికి ఆదేశాలు జారీ అయ్యాయి. మనం ఎటువైపు వెళుతున్నాం? దేశంలో ఏం జరుగుతోంది?" అని ప్రశ్నించారు.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 (సుప్రీంకోర్టుకు ప్రత్యేక అధికారాలు) న్యాయవ్యవస్థ చేతిలో 24 గంటలూ అందుబాటులో ఉండే 'అణు క్షిపణి'గా మారిందని, ఇది ప్రజాస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. న్యాయమూర్తులే చట్టాలు చేసే, కార్యనిర్వాహక విధులు నిర్వర్తించే, సూపర్ పార్లమెంటుగా వ్యవహరించే పరిస్థితి ఏర్పడుతోందని, వారికి చట్టం వర్తించకపోవడంతో జవాబుదారీతనం లోపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

శాసనసభ రెండోసారి ఆమోదించిన బిల్లులపై రాష్ట్రపతి లేదా గవర్నర్ నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని, లేదంటే అవి చట్టాలుగా పరిగణించబడతాయని సుప్రీంకోర్టు తమిళనాడు కేసులో ఇటీవల పేర్కొన్న నేపథ్యంలో ఉపరాష్ట్రపతి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రపతి విధులు కూడా ఆర్టికల్ 201 ప్రకారం న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయని ఆ తీర్పులో ధర్మాసనం పేర్కొంది.మార్చి 14-15 తేదీల్లో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు పట్టుబడిన ఘటనను కూడా ధంకర్ ప్రస్తావించారు. ఈ ఘటన మార్చి 21న ఒక పత్రిక కథనంతో గానీ వెలుగులోకి రాలేదని, ఈ జాప్యం ఆమోదయోగ్యమేనా అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు నుంచి అధికారిక సమాచారం వచ్చిందని, అది తప్పు జరిగిందనే సూచనలు ఇచ్చిందని, విచారణ అవసరాన్ని నొక్కి చెప్పిందని అన్నారు.

అయితే, నెల రోజులు గడిచినా ఈ కేసులో పురోగతి లేకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఈ దేశంలో ఎవరిపైనైనా, నాతో సహా ఏ రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిపైనైనా ఎఫ్ఐఆర్ నమోదు చేయవచ్చు. కానీ న్యాయమూర్తుల విషయంలో మాత్రం నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయలేని పరిస్థితి ఉంది" అని ధన్‌ఖడ్ అన్నారు. రాజ్యాంగం ప్రకారం విచారణ నుంచి మినహాయింపు కేవలం రాష్ట్రపతి, గవర్నర్లకు మాత్రమే ఉందని, న్యాయమూర్తులకు ఈ రక్షణ ఎలా లభించిందని ఆయన ప్రశ్నించారు. "ఈ ఘటన నా ఇంట్లో జరిగి ఉంటే, దర్యాప్తు రాకెట్ వేగంతో జరిగేది. కానీ ఇప్పుడు కనీసం ఎడ్లబండి వేగంతో కూడా సాగడం లేదు" అని ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు.

# అమరావతికి వస్తున్న మోదీ...

చేస్తోందని విమర్శించారు. పోలవరం ఎత్తు తగ్గించి తీరని అన్యాయం చేసి.. రూ. 15 వేల కోట్లు అప్పు ఇచ్చి రాజధానిని ఉద్ధరించినట్లు గొప్పలు చెప్పడం సిగ్గుచేటని అన్నారు. నిజంగా అమరావతిపై మోదీకి చిత్తశుద్ధి ఉంటే 9 ఏళ్లు గాడిదలు కాశారా? అని ప్రశ్నించారు. రాజధాని పనులపై ఒక్కనాడైనా బాధ్యతగా అడిగారా? ఒక్క రూపాయి నిధులైనా అమరావతికి కేటాయించారా? త్రీడీ గ్రాఫిక్స్ అమలు సంగతేంటని చంద్రబాబును ప్రశ్నించారా? గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతుంటే వేడుక చూసింది మీరు కాదా? ఇది తప్పని మీ దత్తపుత్రుడిని ఎందుకు వారించలేదు? అమరావతి రైతుల ఉద్యమం ఢిల్లీ దాకా పాకితే కనీసం స్పందించలేదు.. ఎందుకు? ఢిల్లీని మించిన రాజధాని కట్టిస్తామని ఇచ్చిన హామీ మరిచిపోయారా? అని ప్రశ్నించారు.ఇచ్చిన హామీలన్నీ బుట్టదాఖలు చేసి ఇప్పుడు మళ్ళీ ఏ మొహం పెట్టుకొని రాజధాని శంకుస్థాపనకు వస్తున్నారో మోదీ సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. 10 ఏళ్లు దాటినా రాష్ట్రానికి రాజధాని లేదంటే... ఇందుకు ప్రధాన ముద్దాయి 2 చంద్రబాబు, 3 జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. "ఏపీ నూతన రాజధాని నిర్మాణం విభజన హామీలలో ఒకటి. కేంద్రమే పూర్తి నిధులతో నిర్మించాల్సిన ప్రాజెక్ట్. ఆంధ్రుల రాజధాని అమరావతికి పూర్తి స్థాయి నిధులు ప్రకటన చేయాలి. 10 ఏళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి. వైజాగ్ స్టీల్ ప్లాంటును సెయిల్ లో విలీనం చేయడంతో పాటు, కడప స్టీల్, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, ఇండస్ట్రియల్ కారిడార్ల ఏర్పాటు లాంటి పెండింగ్ విభజన హామీలపై మీ వైఖరి తేల్చాలి. పోలవరం ఎత్తు 45 మీటర్లా? లేక 41 మీటర్లకే పరిమితమా? వీటిపై అమరావతి పనుల పునఃప్రారంభానికి వస్తున్న మోదీ క్లారిటీ ఇవ్వాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

# మా కూటమి ప్రభుత్వానికి సహకరించండి

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 17)

ప్రభుత్వం అందించే రేషన్ కోసం చాలామంది ప్రజలు ప్రతినెలా ఎదురుచూస్తున్నారని, రేషన్ అందించేందుకు, రైతుకు అండగా నిలబడేందుకు బ్యాంకర్స్ సహకరించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. విజయవాడ కానూరులో సివిల్ సప్లైస్ భవన్ లో ఈరోజు మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన బ్యాంకర్స్ తో సమావేశం జరిగింది.గత ప్రభుత్వం రైతులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించకుండా... 1,674 కోట్ల రూపాయల బకాయిలను వదిలి వెళ్ళిందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు చెల్లించవలసిన బకాయిలను చెల్లించడం జరిగిందని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల కాలంలో దాదాపు 24 వేల కోట్ల రూపాయలను చెల్లించిందని చెప్పారు. సంస్కరణల్లో భాగంగా నూతన సాంకేతిక విధానం అవలంబించి ధాన్యం కొనుగోలుకు వాట్సాప్ విధానం ప్రవేశపెట్టిందన్నారు. వాట్సాప్ విధానంలో 17 వేల మంది రైతులు ధాన్యం అమ్మకం జరిపారన్నారు..ఖరీఫ్ మాసంలో ఆరు లక్షల మంది రైతుల నుంచి 38 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. ధాన్యం కొనుగోలు జరిగిన 24 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ కావడంతో వారు ఆనందంగా ఉన్నారన్నారు. అదేవిధంగా రేషన్ పక్కదారి పట్టకుండా రేషన్ మాఫియాపై ఉక్కు పాదం మోపడం జరిగిందని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.నూతన సాంకేతిక విధానంతో కొత్త రేషన్ కార్డులు అందించబోతున్నామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగించి ప్రతి వేర్ హౌస్ గోడౌన్ వద్ద ఏఐ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తున్నామని, కాబట్టి బ్యాంకర్స్ వడ్డీ రేటు తగ్గించుకొని ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.

# స్మితా సబర్వాల్‌కు నోటీసులపై స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఫొటోను షేర్ చేసినందుకు పోలీసులు ఆమెకు నోటీసులు జారీ చేయడంపై ఆయన ఈ విధంగా స్పందించారు.కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పకుండా పాటిస్తామని మంత్రి తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేసిందని గుర్తు చేశారు. నకిలీ వీడియోలు, ఫొటోలు అన్ని వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ భూముల విషయం కోర్టు పరిధిలో ఉన్నందున దీనిపై ఏమీ మాట్లాడలేమని పేర్కొన్నారు. నెమళ్లు జనావాసాల్లోకి రావడం సహజమేనని అన్నారు.తెలంగాణ రాష్ట్ర బీజేపీ నేతలు ఇచ్చిన తప్పుడు సమాచారంతోనే కంచ గచ్చిబౌలి భూములపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. తమది కూలగొడితే కూలిపోయే ప్రభుత్వం కాదని స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్ర పన్నుతున్నట్లుగా భావిస్తున్నామని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

# ఏపీలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ

ఈ క్రమంలో, ఈరోజు ఏపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ చేసింది. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదం అనంతరం ఇందుకు సంబంధించిన గెజిట్‌ను న్యాయశాఖ జారీ చేసింది. ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభాదేవి ఉత్తర్వులు ఇచ్చారు. ఇక, ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ ప్రకారం 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించినట్లు మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ఇటీవల మీడియాకు తెలిపారు. గ్రూప్-1లోని 12 ఉపకులాలకు 1 శాతం, గ్రూప్-2లోని 18 ఉపకులాలకు 6.5 శాతం, గ్రూప్-3లోని 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయనున్నట్లు ఆయన వివరించారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఫలాలు అన్ని ఉపకులాలకు సమానంగా అందేలా 200 పాయింట్ల రోస్టర్ విధానాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

**గ్రూప్-1 (1 % రిజర్వేషన్)**

ఈ గ్రూపులో రెల్లి కులంతో పాటు మొత్తం 12 ఉపకులాలు ఉన్నాయి. వీటికి కలిపి 1 శాతం రిజర్వేషన్‌ను కేటాయించారు.

ఈ గ్రూపులోని ఉపకులాలు: బవురి, చచాటి, చండాల, దండాసి, డొమ, ఘాసి, గొడగలి, మెహతర్, పాకీ, పామిడి, రెల్లి, సాప్రు.

**గ్రూప్-2 (6.5% రిజర్వేషన్)**

మాదిగ కులంతో పాటు మొత్తం 18 ఉపకులాలను గ్రూప్-2గా వర్గీకరించారు. ఈ గ్రూపునకు 6.5 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి. ఈ గ్రూపులోని ఉపకులాలు: అరుంధతీయ, బిందల, చమార్, చంభార్, దక్కల్, ధోర్, గొదారి, గోసంగి, జగ్గాలి, జంబువులు, కొలుపులవాండ్లు, మాదిగ, మాదిగ దాసు, మాంగ్, మాంగ్ గరోడి, మాతంగి, సమగార, సింధోలు.

**గ్రూప్-3 (7.5% రిజర్వేషన్)**

మాల కులంతో పాటు అత్యధికంగా 29 ఉపకులాలు ఈ గ్రూపులో ఉన్నాయి. గ్రూప్-3కి అత్యధికంగా 7.5 శాతం రిజర్వేషన్లు కేటాయించడం జరిగింది.

ఈ గ్రూపులోని ఉపకులాలు: ఆది ద్రవిడ, అనముక్, అరయ మాల, అర్వ మాల, బారికి, బ్యాగర, చలవాది, ఎల్లమలవార్, హోలేయ, హోలేయ దాసరి, మదాసి కురువ, మహర్, మాల, మాల దాసరి, మాల దాసు, మాల హన్నాయి, మాలజంగం, మాల మస్తి, మాల సాలె, మాల సన్యాసి, మన్నే, మండల, సంబన్, యాతల, వల్లువన్, ఆది ఆంధ్ర, మస్తి, మిట్టా అయ్యలవార్, పంచమ.

# హైకోర్టులో మిథున్ రెడ్డికి కొంత ఊరట, కొంత ఎదురుదెబ్బ

వీడియో రికార్డు చేసేలా ఆదేశాలు ఇవ్వాలన్న మిథున్ రెడ్డి విన్నపాన్ని కోర్టు తిరస్కరించింది. సీసీటీవీలో కనిపించేలా విచారణ జరపాలని సిట్ ను ఆదేశించింది. ఆడియో, వీడియో రికార్డింగ్ కు అనుమతిని ఇవ్వలేమని పిటిషనర్ కు తెలిపింది. మిథున్ రెడ్డి రేపు ఉదయం 10 గంటలకు విజయవాడ సీపీ కార్యాలయంలోని సిట్ కార్యాలయానికి రావాల్సి ఉంది.మరోవైపు మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టు ఇప్పటికే స్వల్ప ఊరటను కల్పించింది. తాము తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది. విచారణకు సహకరించాలని మిథున్ రెడ్డిని ఆదేశించింది.

# మైకు చేతిలో ఉందని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదు

## కావూరి శ్రీనివాసరెడ్డి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఏప్రిల్ 17)



మైకు చేతిలో ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కావూరి శ్రీనివాసరెడ్డి మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతిని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. 27వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మపై విమర్శలు చేయడం మానుకొని మీ పార్టీకి దూరమైన ఓటర్లను దగ్గర చేసుకునేందుకు ప్రయత్నించి పార్టీని బలోపేతం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. దేశం కోసం అసువులు బాసిన జస్వంత్ రెడ్డి విగ్రహాన్ని పట్టణంలో ఏర్పాటు చేయనీయకుండా అడ్డుకున్న ఘనత మీకే దక్కుతుందని అన్నారు. రెడ్డి సామాజిక వర్గాన్ని నియోజకవర్గంలో అణచివేయడానికి పాల్పడింది మీరు కాదా అని ప్రశ్నించారు. బాపట్ల మండలం ఓసి అయితే ఎస్టీ చేయించింది మీరు కాదా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ విజయం కోసం 9 సంవత్సరాలు కష్టపడి పని చేశారని అటువంటి వ్యక్తికి ప్రజలు పట్టం కట్టారని ఈ విజయం కూటమి విజయమని అన్నారు. ఓడిపోయామని ఈర్షతో ఏదేదో మాట్లాడితే కుదరదని అన్నారు. మైక్ ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే చప్పట్లు వస్తున్నాయని అనుకుంటే సరికాదని తమ వద్ద కూడా మాట్లాడే వక్తలు ఉన్నారన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని పేర్కొన్నారు. ఎండిఓ కార్యాలయాన్ని అధికారంలోకి వచ్చిన వెంటనే కూలదోసి ఇప్పటి వరకు కూడా నిర్మించలేదన్న విషయం మరిచిపోయారా అని ప్రశ్నించారు.ఎమ్మెల్యే నరేంద్ర వర్మపై ఆరోపణలు చేయడం మానుకోవాలని ప్రెస్మిట్ పెట్టీ మాట్లాడటం కార్యకర్తలతో మాట్లాడించడం చేస్తే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తానికొండ దయా బాబు, బడుగు నాగభూషణం, పసుమర్తి యలమంద, శీలం శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆచరించేది ఇతర మతం...

## అసత్యప్రచారం టీటీడీ పైనా యాగంటి మల్లికార్జునరావు

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 17)



తాడేపల్లి ఆదేశాలతోనే నాస్తికుడైన భూమనకు ఉన్నపళంగా టీటీడీ పై, గోవులపై ప్రేమ ఉప్పొంగిందని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు ఎద్దేవా చేశారు. పవిత్రమైన టీటీడీని తమస్వార్థ రాజకీయాలకు బలిచేసి, ప్రశాంతమైన రాష్ట్రంలో విధ్వంసరచన చేయాలన్నదే జగన్ వైసీపీ నేతల పన్నాగమని ఆరోపించారు. ఎక్కడో చనిపోయిన గోవుల ఫోటోలతో టీటీడీని, హింధూధర్మాన్ని అన్యమతస్తుడైన భూమన కరుణాకర్ రెడ్డి బదనాం చేస్తున్నాడని, తాడేపల్లి ఆదేశాలతోనే నాస్తికుడైన భూమనలో ఉన్నపళంగా టీటీడీ ప్రతిష్టపై, గోవులపై వాత్సల్యం, ప్రేమ ఉప్పొంగాయని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి స్పష్టంచేశారు. నిన్నటి వరకు తమస్వార్థ రాజకీయాల కోసం శవాల్ని వెతుకున్న వైసీపీ నేతలు, నేడు హిందూధర్మంపై విషంకక్కేందుకు, రాష్ట్రంలో విద్వేషాలు రేపేందుకు గోమరణాల్ని రాజకీయం చేస్తున్నారని యాగంటి మల్లికార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. పరమ పవిత్రమైన తిరుమల లడ్డూని మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు ఓట్లకోసం పంచిపెట్టినప్పుడు భూమనకు టీటీడీ ప్రతిష్ట గుర్తురాలేదా? కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని ఉద్దేశించి. వేంకటేశ్వరుడు కేవలం నల్లరాయి. దాన్ని పెకిలించివేస్తే మాత్రం తప్పేమిటని తూలనాడిన భూమన, నేడు జరగని దాన్ని జరిగినట్టుగా ప్రచారంచేస్తూ గోమరణాలతో లబ్ధి పొందే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు కాదా? అని దుయ్యబట్టారు. జగన్ పాలనలో రథాలు తగలబడ్డా, విగ్రహాలు నరికివేయబడ్డా, ఆలయాలు కూల్చబడ్డా ఆఖరికి సాదాసీదా గుడులు మొదలు, ప్రసిద్ధ క్షేత్రాల్లో నిధులు సొంతపార్టీవారే స్వాహా చేసినా తెరవని నోళ్లు నేడు మత విద్వేషాలకోసం ఆవురవురంటూ తెరుచుకోవడం స్వార్థ, విద్వేష రాజకీయ రగడం కోసం కాదా? భూమన, ఆయన కుటుంబం ఆచరించేది, విశ్వసించేది ఇతర మతం.మరి ఆపనిందలు, అసత్యప్రచారం టీటీడీపై, హిందూధర్మంపై ఎందుకు భూమనా? తనకుమార్తె నీహారెడ్డి పెళ్లిని ఇతర మత పద్ధతిలో భూమన జరిపించింది వాస్తవం కాదా? తన అవినీతి, అక్రమార్జన కోసం ఛైర్మన్ గా ఉన్నప్పుడు టీటీడీ సొమ్మును భూమన దారిమళ్లించలేదా? తాను ఛైర్మన్‌గా ఉన్నప్పుడు తిరుమల కొండపై అన్యమతప్రచారాన్ని ప్రోత్సహించలేదా? ఏడు కొండలను, 5 కొండలుగా మార్చే కుట్రలకు తెరలేపింది భూమన కాదా? తాను చేసిన తప్పుల్ని, అపచారాల్ని కప్పిపుచ్చుకోవడానికి, తనమనిషి హరినాథ్ రెడ్డిపై ఉన్న అభిమానంతోనే భూమన పనిగట్టుకొని మరీ తిరుమలపై, గోశాలపై విషం చిమ్ముతున్నాడనేది కాదనలేని సత్యం. టీటీడీ గోశాలకు నిత్యం వచ్చే వేలాది భక్తులకు కనిపించని గోమరణాలు భూమనకే కనిపించడం జగన్మాయ కాదా? టీటీడీ గోశాలలో 100 ఆవులు చనిపోయాయనే భూమన, వైసీపీనేతల ప్రచారమంతా అసత్యం...అభూతకల్పనే. ఎక్కడో మరణించిన గోవుల ఫోటోలు టీటీడీ గోశాలవని నమ్మించేందుకు భూమన చేస్తున్న ప్రయత్నాలు చిన్నపిల్లల కుప్పిగంతుల్ని తలపిస్తున్నాయి. నిన్నటి వరకు శవాలతో రాజకీయం చేసిన వైసీపీనేతలు. ఇప్పుడు పవిత్రమైన గోవుని వాడుకుంటున్నారు. పవిత్రమైన టీటీడీని తమస్వార్థ రాజకీయాలకు బలిచేసి, ప్రశాంతమైన రాష్ట్రంలో విధ్వంసరచన చేయాలన్నదే జగన్ వైసీపీ నేతల పన్నాగం అని యాగంటి ఆగ్రహం వ్యక్తం చేశారు.




# ఇష్టపడి వివాహం చేసుకున్నాం..

## మాకు రక్షణ కల్పించండి...

## జిల్లా పోలీసులను వేడుకున్న నూతన వధూవరులు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 17)

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం రెడ్డిపాలెం గ్రామానికి చెందిన పంట కాత్యాయని, దగదర్తి మండలం తిరువీధిపాడు గ్రామానికి చెందిన పుట్ట పురుషోత్తం ప్రేమ వివాహం ఈనెల 13న చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా పంట కాత్యాయిని మాట్లాడుతూ మేమిద్దరం ఒకరినొకరు ఇష్టపడి కులాలు వేరయినందున నా తల్లిదండ్రులు ఈ వివాహాన్ని ఒప్పుకోవటం లేదని ఆమె తెలిపారు. ఈ మేరకు నెల్లూరు జర్నలిస్ట్ భవన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఇప్పటికే నెల్లూరు రూరల్ డిఎస్పి, బుచ్చిరెడ్డిపాలెం సబ్ ఇన్స్పెక్టర్‌కి ఫిర్యాదు చేశామన్నారు. మా ఇంట్లో వాళ్ల వల్ల నాకు, నా భర్తకు ప్రాణహాని ఉందని ఆమె మీడియా ముందు వాపోయారు. మేమిద్దరం మేజర్లు కావడంతో పెళ్లి చేసుకోవడం జరిగిందని మమ్మల్ని వారి భారీ నుండి రక్షించాలని, వారు మీడియా ద్వారా పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

# శ్రీ సరస్వతి జూనియర్ కాలేజీలో అగ్ని ప్రమాదాలపై అవగాహన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)




అగ్నిమాపక వారోత్సవాలు- 2025 కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగరం మంగమూరు రోడ్డులోని శ్రీ సరస్వతి జూనియర్ కాలేజీ బాలికల విభాగము, మంగమూరు రోడ్, ఒంగోలు నందు గల సిబ్బంది, విద్యార్థులకు అగ్ని ప్రమాదములు జరిగినప్పుడు ఎటువంటి చర్యలు తీసుకోవాలి, పొగ పీల్చుకొని స్పృహతప్పి పడిపోయిన విద్యార్థులను ఏవిధంగా రక్షించాలి వారికి ముందుగా ఫస్ట్ ఎయిడ్ ఏ విధంగా చేయాలి అను కార్యక్రమంపై విద్యార్థులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చి డెమో ద్వారా వారికి అవగాహన కల్పించారు. గృహాలలో జరిగే అగ్ని ప్రమాదాలు వంటగ్యాస్ ఫైర్స్, ఆయిల్ ఫైర్స్, ఎలక్ట్రికల్ ఫైర్స్ ( ఏసీ, రెఫ్రిజిరేటర్ , స్విచ్ బోర్డ్స్ ) వంటివి జరిగినప్పుడు ప్రాథమిక దశలోనే అగ్ని నివారకాలు ఏ విధంగా నివారించవచ్చునో డెమో ద్వారా వారికీ అవగాహన కల్పించారు. అనంరతం వారోత్స వాలలో భాగంగా విద్యార్థులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విపత్తు స్పందన, అగ్నిమాపక అధికారి కె శ్రీకాంత్‌రెడ్డి, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి వి శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు అగ్నిమాపక కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం



# వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కందుల

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 17)
కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గురువారం దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే వెంట తెలుగుయువత (తరువాయి 4లో...)

# పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

## మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 17)
ఈ ఏడాది పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించి వారిని ఆదుకోవాలని మార్కాపురం నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పొగాకు వేలం కేంద్రాన్ని వైసీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. పొగాకు గిట్టుబాటు ధర విషయంలో పెట్టుబడులు పెరిగి సరైన ధర రాక ఇబ్బందులు పడుతున్నామని రైతులు అన్న రాంబాబు దృష్టికి తీసుకొచ్చారు. పొగాకు వేలం కేంద్రం నిర్వహణ అధికారితో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఏడాది పొగాకు రైతులకు ఖర్చులు బాగా పెరిగి దిగుబడి తగ్గడంతో పాటు వ్యాపారులు గిట్టుబాటు ధర ఇవ్వకపోవడంతో భారీగా నష్టపోతున్నారన్నారు. దీంతో రైతు అన్ని విధాలుగా ఇబ్బంది పడుతున్నారని, ఇది దేశానికే ప్రమాదకరమన్నారు. గతంలో జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు అండగా నిలబడిందన్నారు. అప్పట్లో ఇదే పరిస్థితిలో వ్యాపారులు సిండికేట్ అయి ధర పెరగకుండా వారి అదుపులో పెట్టుకొని ఉంటే అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వారికి ప్రత్యామ్నాయంగా పోటీగా మార్క్ ఫెడ్ ను రంగంలో దించి, వ్యాపారులకు పోటీ తత్వం పెంచి పొగాకు కొనుగోలు చేయించి రైతులకు ఎంతగానో ఉపయోగపడ్డారని గుర్తు చేశారు. కానీ నేడు వ్యాపారులు ధరలు తగ్గించడంతో రైతులు భారీగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలన చేయాలన్నారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం లాగా మార్క్ ఫెడ్‌ను రంగంలో దించడమా లేదా అంతకంటే ప్రత్యామ్నాయ మంచి విధానం ఏదైనా ఉంటే దాన్ని ఆచరణలో పెట్టి రైతాంగానికి అండగా నిలబడాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయం చెప్పకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయి వారు గోడ దెబ్బ, చెంప దెబ్బ తినాల్సి ఉంటుందని అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతులకు పంట అమ్ముకునేందుకు రేటు తగ్గడంతో పాటు కూలీలు పెట్టుబడులు పెరిగడంతో పాటు దురదృష్టవశాత్తు పంట దిగుబడి కూడా తగ్గిందన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత విస్మరించి వారికి నష్టం చేసే విధంగా 4

# ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి


## గృహ నిర్మాణ శాఖ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)
పేద వాని సొంతింటి కల నెరవేర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం త్వరగా ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయడానికి అదనంగా ఆర్థిక సాయం అందచేస్తున్నందున, ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా గృహ నిర్మాణ శాఖ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా గృహ నిర్మాణశాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై జిల్లాలో చేపట్టిన గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్షించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి జూన్ మాసంలో రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల గృహాలకు సాముహిక గృహ ప్రవేశాలు నిర్వహించాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లాలో మే, 31 వతేదీ నాటికి జిల్లావ్యాప్తంగా 8 వేల 839 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలనీ లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు కేవలం 2 వేల 686 ఇళ్ల నిర్మాణం మాత్రమే పూర్తి అయ్యిందని, ఇంకను 6,153 ఇళ్లు నిర్మించాల్సి ఉందన్నారు. ప్రస్తుత వేసవిలో ఇళ్ల నిర్మాణానికి అనుకూలమైన వాతావరణం ఉంటుంది కావున ఇంజనీరింగ్ సిబ్బంది వారికి కేటాయించిన లక్ష్యాలను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులకు చెందిన లబ్దిదారులకు అందించే అదనపు ఆర్థిక సహాయంపై, మరియు ప్రభుత్వం ఉచితంగా అందించే ఇసుక, రాయితీపై అందించే సిమెంట్, నిర్మాణ సామాగ్రి, తదితర విషయాలపై లబ్దిదారులకు అవగాహన కలిగించి, ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం అయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యక శ్రద్ధ తీసుకోవాలన్నారు. లక్ష్యసాధనలో వెనుకబడి ఉన్న మండలాల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిర్దేశించిన సమయంలో లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలన్నారు. (తరువాయి 4లో...)




# తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికలు రూపొందించుకోవాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)
వేసవిలో జిల్లాల్లో ఎక్కడా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకొని ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, జిల్లా కలెక్టర్లకు సూచించారు. గురువారం ఉదయం విజయవాడ ఏపీ సచివాలయంలోని సి ఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వర్చువల్‌గా సమావేశమై ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, తాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎమ్ఈల సర్వే మరియు నియోజకవర్గాలలో ఎంఎస్ఎమ్ఈ పార్కు ల ఏర్పాటు, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై సమీక్షించారు. ఒంగోలు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకర రావు, ఇరిగేషన్ 4



జిల్లా కలెక్టర్లకు సూచించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్




4

# శిధిలావస్థలో పొన్నలూరు తహసీల్దార్ కార్యాలయం

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 17)
స్థానిక తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరింది. ఈ భవనాన్ని నాలుగు దశాబ్దాల కిందట నిర్మించారు. అయితే భవనం శిథిలవస్థకు చేరడంతో పై పెచ్చులు ఊడి సిబ్బందిపై పడతాయని భయభంతులు చెందుతున్నారు. వర్షం పడినప్పుడు వర్షం నీరు గదిలోకి రావడంతో ఫైలు తడిసిపోతున్నాయి. అధికారులు విధులు నిర్వహించాలంటే భయపడుతున్నారు. 4





# పీఎం ఇంటర్నషిప్‌కు నమోదు చేసుకోండి

## ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 17) కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధానమంత్రి ఇంటర్నెట్ షిప్ పథకాన్ని జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. యువతలో నైపుణ్యాభివృద్ధి ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి ఒక్క యువత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి యువతకు విజ్ఞప్తి చేశారు.

# కావలిలో పట్టపగలే దోపిడీ దొంగలు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 17) శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలిలో గురువారం దోపిడి దొంగలు రెచ్చిపోయారు. పట్టణంలోని డోర్ లాక్ చేసిన ఇల్లనే



టార్గెట్ చేసి యథేచ్ఛగా దొంగతనాలు చేశారు. పట్టణంలోని కరెంట్ ఆఫీస్ సెంటర్, ఇందిరా నగర్, జనతా పేటలో ఇళ్ళను కల్లగొట్టి 70 సవర్ల బంగారం, 50 వేల నగదు, ఒక కేజీ వెండి దోచుకుని పోయినట్లు బాధితులు పోలీస్‌స్టేషన్లో తెలిపారు. తమకు న్యాయం చేయాలని వారు ఈ సందర్భంగా ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# అక్రమ మైనింగ్ చేసే బడా బాబులను ప్రశ్నిస్తే తమపై దాడులకు దిగుతున్నారు

## రాష్ట్ర సంగీత అకాడమీ చైర్మన్ పొట్టేళ్ల శిరీష




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 17)

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న సైదాపురంలో అక్రమ మైనింగ్ చేసే విషయం పై రాష్ట్ర సంగీత అకాడమీ చైర్ పర్సన్ పొట్టేళ్ల శిరీష తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గురువారం నెల్లూరు జర్నలిస్ట్ భవన్ నందు పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోరాలు జరుగుతుంటే ప్రశ్నిస్తే తమపై దౌర్జన్యాలకు దిగుతున్నారని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అక్రమ మైనింగ్ నడుపుతున్న బడా బాబు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ని అక్రమాలు జరుగుతున్నాయని ప్రశ్నిస్తే ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అనుచరులు బెదిరింపులు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అనుచరులు పదవులు శాశ్వతం కాదు, ఐదేళ్ల తర్వాత ప్రభుత్వం మారొచ్చు కచ్చితంగా అక్రమాలు చేసే వారికి తగిన గుణపాఠం జరుగుతాయని హెచ్చరించారు.

# కేసుల పరిష్కారానికి కక్షిదారులు సహకరించాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)

ఇరు వర్గాల ఆమోదంతో కేసుల పరిష్కారానికి కక్షిదారులందరూ సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి అన్నారు. మే నెల 10 వ తేదీ రెండో శనివారం దేశవ్యాప్తంగా నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అన్ని న్యాయస్థానాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని కేసుల పరిష్కరించుకోవచ్చుని తెలిపారు. ఈ సందర్భంగా రాజీ పడదగిన అన్ని క్రిమినల్ కేసులు, మోటారు వాహన ప్రమాద బీమా పరిహారపు చెల్లింపు కేసులు, చెక్ బౌన్స్ కేసులు, వివాహ సంబంధ వ్యాజ్యాలు, అన్ని రకాల సివిల్ కేసులు ఇరువురి యొక్క ఆమోదంతో పరిష్కరించబడతాయని ఈ అవకాశాన్ని న్యాయస్థానాలలో పెండింగ్ కేసుల్లో ఉన్నవారు ఉపయోగించుకొని వ్యాజ్యాలను పరిష్కరించుకోవాలని అన్నారు. లోక్ అదాలత్ లో పరిష్కరించుకున్న కేసులలో తీర్పు అంతిమ తీర్పు అని అన్నారు. కోర్టులలో చెల్లించిన కోర్టు ఫీజును తిరిగి పొందవచ్చునని తెలియజేశారు. సిట్టింగ్ రూపంలో ఇరు వర్గాల ఆమోదంతో ముందస్తుగా వ్యాజ్యాలు పరిష్కారానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంబంధిత న్యాయవాదులు మరియు మీడియేషన్ న్యాయవాదులు సహకరిస్తారని తెలిపారు. అదేవిధంగా పోలీస్ అధికారులు ప్రభుత్వ అధికారులు, న్యాయవాదులు ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కారానికి సహకరించాలని అన్నారు.

# పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి





కూటమి పాలకులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గతంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు ప్రతి పంటకు కనిష్ట మద్దతు ధర ఇచ్చి ఆదుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కానీ నేడు మిర్చి రైతు, పొగాకు రైతు ఇతర పంటలకు గిట్టుబాటు ధర లేక రైతాంగం ఆందోళనలో ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోకపోతే రైతులు సంక్షోభంలోకి నెట్టబడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సానికొమ్ము శ్రీనివాస్‌రెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, మాజీ రాష్ట్ర మైన్స్ కార్పొరేషన్ మెంబర్ కె వి రమణారెడ్డి, కంభం మాజీ ఏఎంసి చైర్మన్ వై వెంకటేశ్వరరావు, గుజ్జుల సంజీవరెడ్డి, పొదిలి కొనకనమెట్ల మండల పార్టీ అధ్యక్షులు హనీమూన్ శ్రీనివాసరెడ్డి, మోరా శంకర్‌రెడ్డి, కొనకనమిట్ల ఎంపీపీ మొరబోయిన మురళీకృష్ణ, జడ్పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు, నాయకులు కామసాని వెంకటేశ్వరరెడ్డి, ఉన్నం శ్రీనివాసులు, చిరుగూరి కోటేశ్వరరావు, రెండు మండలాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కందుల





రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, టిడిపి నాయకులు తూమాటి నరసింహారెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు. అనంతరం తిరుపతిలోని పద్మావతి గెస్ట్ హౌస్ నందు జరిగిన అసెంబ్లీ అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన జరిగిన సమావేశంలో అంచనాల కమిటీ సభ్యుడిగా ఉన్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# శిధిలావస్థలో పొన్నలూరు తహసీల్దార్ కార్యాలయం



**శిధిలావస్థలో పొన్నలూరు తహసీల్దార్ కార్యాలయం** నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1985లో మండల వ్యవస్థ ఏర్పడింది. అప్పుడు కట్టిన తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరటంతో విధులు నిర్వహించాలంటే భయపడుతున్నారు. నూతన భవన నిర్మాణానికి నిధుల మంజూరు చేసి సమస్యలను పరిష్కరించాలని మండల ప్రజలు అధికారులు కోరుతున్నారు.

# ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి

ముఖ్యంగా రూఫ్ లెవల్ లో 1,695, రూఫ్ కాస్ట్ లో 548 ఇల్లు వున్నాయని, పురోగతిలో వున్న ఇళ్ళ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసేలా కృషి చేయాలన్నారు. అలాగే పనులకు సంబంధించిన బిల్లుల అప్ లోడింగ్, జియో ట్యాగింగ్ పై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడి ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. జన్ మన్ కార్యక్రమం కింద చేపట్టే గృహ నిర్మాణాలను త్వరగా పూర్తి చేసేలా సంబంధిత మండల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, డిఆర్డిఎ పిడి నారాయణ, మెప్మా పిడి శ్రీహరి, ఒంగోలు మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వర రావు, జిల్లాలోని మునిసిపల్ కమీషనర్లు, గృహ నిర్మాణ శాఖ కు సంబంధించిన ఈఈ లు , డిఈ లు, ఎఈ లు, తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికలు రూపొందించుకోవాలి

ఎస్ఈ వరలక్ష్మి, డిపిఓ వెంకటనాయుడు, మైన్స్ డిడి రాజశేఖర్, సిపిడిసిఎల్ ఎస్ఈ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ, వేసవిలో జిల్లాల్లో ఎక్కడా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లాల కల్లెక్టర్లు తగిన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకొని ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేసవిలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను వనరుల ద్వారా పూర్తిగా నింపుకోవాలని సూచించారు. నీటి రవాణా అవసరమైన ప్రాంతాలలో ఏదైనా సమస్య వస్తే వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. పశువులకు నీటి తొట్టెల నిర్మాణాలను నిర్దేశించిన లక్ష్యాల మేరకు త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఈనెల 19న మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఈ మాసం లో "ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్"(ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహిం చాలని ప్రభుత్వం సూచించిందని అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని, దాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సోలార్ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను ఆయా జిల్లాల్లో వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల్లో చేపట్టిన ఎంఎస్ఎమ్ఈల సర్వేను పటిష్టంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎమ్ఈ పార్కు ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.



# జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా



## 25 మందితో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆమోదించిన ఏపీసీసీ చీఫ్ వై ఎస్ షర్మిల రెడ్డి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)

ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా నియోజకవర్గ పార్టీ సమన్వయకర్తలు ,ముఖ్య నాయకులు అభిప్రాయాలు మేరకు ప్రతిపాదించిన 25 మందితో నూతన కార్య వర్గాన్ని ఆమోదం తెలిపారు. ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి ఆమోదం తెలిపిన 25 మంది తో కూడిన నూతన కార్యవర్గ జాబితాను పత్రికలకు విడుదల చేశారు. ఉపాధ్యక్షులు మెడబలమి వెంకటేశ్వరరావు , షేక్ రసూల్, తాతా శ్రీనివాసు రావు, గోరంట్ల కోటేశ్వరరావు, పిల్లి వెంకటేశ్వర రెడ్డి, తుమ్మల సుబ్బారావు, వేణు కాకర్లపూడి, ఎం. సంజీవరెడ్డి, పసుమర్తి సుధాకర్‌లు ఉన్నారు. ప్రధాన కార్యదర్శులు పాలపర్తి విజేష్ రాజ్ (సంస్థాగత) పిల్లి భాస్కర్ రెడ్డి, షేక్ సుభాని, ఇరిగినేని వెంకట నరసయ్య, సొంటి శ్రీనివాసరెడ్డి, ఎన్ ప్రసాద్, పయనం మధు, పగడాల వెంకట కుమారి, పి.పాలంక రెడ్డి, ఎం. జాకబ్, షేక్ అబ్దుల్ రవూఫ్, వి ,మోషే, కాటం వెంకటరమణారెడ్డి. కార్యదర్శులు షేక్ బాషా (టైలర్) కొప్పుల సాయి, పోలు మరియమ్మ. 9 మంది ఉపాధ్యక్షులు, 13 మంది ప్రధాన కార్యదర్శులు, 3 కార్యదర్శులతో నూతన కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది. నూతన కార్యవర్గాన్ని ఆమోదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి కి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా కృతజ్ఞతలు తెలిపారు.

# నేరాల నియంత్రణకు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా

**అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ట్రాఫిక్ క్రమబద్దీకరణ తోటి సిబ్బందికి స్ఫూర్తిగా నిలుస్తూ మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించాలి**
**జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)

ప్రకాశం జిల్లా పరిధిలో లా అండ్ ఆర్డర్, నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాల కోసం కొమరోలు మండలం, పురుషోత్తంపల్లి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ముత్యాల రామిరెడ్డి అనే వ్యక్తి, పీసీ పల్లి మండలం, లక్ష్మిక్క పల్లి గ్రామానికి చెందిన బద్దల రత్నారెడ్డి ( కాంట్రాక్టర్) గురువారం మార్కాపురంలోని సౌజన్య కన్వెన్షన్ హాల్లో నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీకి అత్యాధునిక సాంకేతికత కూడిన డీజేఐ ఏఐఆర్ 3ఎస్ డ్రోన్ కెమెరాలను అందజేశారు. జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు డ్రోన్‌లను బహుకరించడం అభినందనీ యమన్నారు. డ్రోన్‌లను కొమరోలు, పీసీ పల్లి పోలీస్ స్టేషన్‌లకు జిల్లా ఎస్పీ అందజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీని వినియోగించి, నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు, ప్రతీ పోలీసు స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగు, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ఏరియాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు, ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు, నిశిత ప్రాంతాలను, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిఐపిల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుందన్నారు. ముఖ్య కూడళ్ళలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు డ్రోన్స్ వినియోగిస్తున్నట్లు తెలిపారు. కొమరోలు పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణ మరియు శాంతి భద్రతలకు ప్రజలకు సీసీ కెమెరాలు మీద కొమరోలు కానిస్టేబుల్ శివరామకృష్ణ అవగాహన కల్పించి ఆ పోలీస్ స్టేషన్ పరిధిలో 14 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. జిల్లా ఎస్పీ కానిస్టేబుల్ శివరామకృష్ణను అభినందించి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పీ నాగరాజు, కనిగిరి డిఎస్పి ఈశ్వర్ సాయి యశ్వంత్, కనిగిరి సీఐ ఖాజావలి, గిద్దలూరు సీఐ రామకోటయ్య, కొమరోలు ఎస్ఐ జై నాగరాజు, పీసీ పల్లి ఎస్ఐ కోటయ్య, ముత్యాల రామిరెడ్డి కుటుంబ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి, రత్నారెడ్డి బంధువులు అంజిరెడ్డి, గ్రామ సర్పంచ్ మాలకొండయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ టాలెంట్ సెర్చ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 17)

స్థానిక శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ఇటీవల నిర్వహించిన ఇంటర్నేషనల్ టాలెంట్ సెర్చింగ్ ఒలంపియాడ్ లెవెల్ 2 రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటారు. ఈ సందర్భంగా గురువారం మండల విద్యాశాఖ అధికారులు 1, 2 బి మాల్యాద్రి, టి శ్రీనివాసులు విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు శ్రీరామ్ కౌలిన్య, కామిరెడ్డి తేజస్విని రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలో ప్రతిభ చూపి ట్యాబ్స్, ప్రశంసాపత్రాలు అందుకున్నారని ప్రిన్సిపాల్ శామ్యూల్ జాన్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ.సురేంద్ర,డీన్ నాగార్జున, ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 17)

పొదిలి బీసీ కాలనీలో అనారోగ్యంతో చనిపోయిన జాజుల అంజమ్మ కుటుంబ సభ్యులకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరపున 5000 ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుమారులు రమేష్, వెంకట్రావులు సహాయం కావాలని కోరినందున వారి విన్నపం మేరకు మానవతా ప్రతినిధులు ఎద్దు నగేష్, బాజీ కరిముల్లా, అశోక్ లు వెళ్లి వారికి చెక్కు అందజేశారు.

## రక్తహీనత రహిత ఆంధ్రప్రదేశ్ మన ధ్యేయం





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 17)

పోషణ్ పక్వాడా, బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా గురువారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో ని చింతలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిషోర్ బాలికలకు ఐసిడిఎస్ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తహీనత రహిత ఆంధ్ర ప్రదేశ్ ధ్యేయంగా రక్త హీనత పై అవగాహన నిర్వహిచారు. పాఠశాలలోని బాలలకు రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమము క్రింద శంఖవరం సచివాలయం ఎ ఎన్ ఎం ఆధ్వర్యంలో టెస్టులు నిర్వహించారు. ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ సుమతి మాట్లాడుతూ పోషక విలువలతో కూడినటువంటి చిరుధాన్యాలు ఉపయోగించడం వల్ల మనుషులు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని అవగాహన కలిగించారు. హిమోగ్లోబిన్ శాతం 12 నుండి 14 శాతం వరకు ఉండాలని తెలిపారు.ఎ ఎన్ ఎం వి. శైలజ హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్న పిల్లలకు హిమోగ్లోబిన్ శాతం పెరగడానికి తగు సూచనలు చేశారు.ప్రధానోపాధ్యాయులు కె.వి రామ శర్మ మాట్లాడుతూ ఉత్తమ పౌష్టికాహారం తీసుకోవడంతో వివిధ వ్యాధుల నుండి రక్షణే కాక పరిపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలోసామజిక కార్యకర్త ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు కె వెంకటేశ్వర్లుతో పాటు ఉపాధ్యాయులు, బంగారు బాల్యం కమిటీ సభ్యులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మండ్రు రమేష్ బాబు, అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు వేలం కేంద్రం సందర్శన





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)

కూటమి నాయకులతో కలసి బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో పొగాకు వేలం కేంద్రం సందర్శించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు వికసిత్ భారత్‌లో భాగంగా అన్ని రంగాల ప్రజలను కలిసి వారికి ఉన్న ఇబ్బందులను తెలుసుకునే కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నిడమానూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి , కూటమి నాయకులతో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం త్రోవగుంటలోని పొగాకు వేలం కేంద్రం 2 ని గురువారం సందర్శించారు. పొగాకుకు ప్రస్తుతం ఉన్న గిట్టుబాటు ధర, వేలం జరుగుతున్న తీరు తదితర అంశాలను ఆయన పరిశీలించారు. అనంతరం పొగాకు రైతులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. పొగాకు వేలం కేంద్రం వద్ద చాలా మంది రైతులు వారి కష్టాలు, అవసరాలు, పంట నష్టాలు గురించి తెలియ చేస్తూ గత ఏడాది 300 రూపాయలు ఉంటే ఈ సంవత్సరం 280 వరకు మాత్రమే రేటు వచ్చింది అని అలాగే పంట సాగుకు పెట్టుబడి 3లక్షలు నుండి 5లక్షలు వరకు పెరిగింది అని రైతులు కళ్యాణ్ చక్రవర్తికి తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రపంచంలో పొగాకు ఉత్పత్తిని చేసే దేశాల్లో బ్రెజిల్, జుంబాబ్వేలతో మన దేశం పోటీ పడుతుండగా ఈ సంవత్సరం ఆయా దేశాలలో పొగాకు ఉత్పత్తి బాగా పెరిగినందున మనదేశంలో గిట్టుబాటు ధర పోయిన సంవత్సరం కన్నా కొంచం తగ్గిందని కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. ఈ విషయాన్ని పొగాకు రైతులు అర్థం చేసుకోవాలని, రాబోయే రోజుల్లో మరింత గిట్టుబాటు ధర వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొగాకు వేలంకేంద్రం వైస్ ఛైర్మెన్ బోడపాటి బ్రహ్మయ్యతో, బోర్డు మెంబెర్ పొద వరప్రసాద్‌తో, అధికారులతో మాట్లాడి వేలంలో రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా, రైతులు నష్ట పోకుండా అధికారులు ఒక నివేదికను రూపొందించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. రాబోయే రోజుల్లో పొగాకు రైతులకు గిట్టుబాటు రేటు వచ్చే విధంగా స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, పొగాకు బోర్డ్ చైర్మన్ జి.యశ్వంత్‌తో, బిజెపి రాష్ట్ర, కేంద్ర నాయకులతో మాట్లాడి రైతులుకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా చూడాలని బీజేపీ కూటమి సభ్యులు తరుపున కళ్యాణ్ చక్రవర్తి కోరారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు మెంబర్లు, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు శివారెడ్డి , డీ.శివాజీ , పి. సుబ్బారావు , రాయపాటి అజయ్ , దండు శ్రీనివాస్ , అమరసింహ, రాధాకృష్ణ, తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీఎం స్వనిధి పథకం పురోగతి పై ఎంపీ మాగుంట సమీక్ష





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)

ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కమిటీ హాల్లో గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశంలో భాగంగా కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన ప్రధాని వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి (పీఎం స్వనిధి) పథకం పురోగతి, నగరాలలోని వీధి వ్యాపారుల కోసం వ్యాపార మండలాల ప్రణాళిక, కేటాయింపు, సృష్టి , అభివృద్ధిపై, పలు అంశాలపై నిర్వహించిన సమీక్షలో గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధులు, కమిటీ సభ్యులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## మేనకూరు శివాలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

**దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కోరిన కట్టా సుధాకర్‌రెడ్డి దంపతులు**



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 17)

నాయుడుపేట మండలంలోని మేనకోరు శివాలయం అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కె ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత కట్టా సుధాకర్ రెడ్డి, నాయుడుపేట జడ్పిటిసి సభ్యులు కట్టా జ్యోతి రెడ్డి దంపతులు కోరారు. గురువారం నెల్లూరు జడ్పీ సమావేశ మందిరంలో నాయుడుపేట జడ్పీటీసీ సభ్యురాలు కట్టా జ్యోతి రెడ్డి, కె ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత సుధాకర్ రెడ్డి లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో సమావేశమై దేవదాయ అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా వారు మేనకూరు గ్రామంలో శివుని ఆలయ నిర్మాణం చివరి దశకు చేరుకుందని దంపతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.పూర్తయిన తర్వాత ఆలయాన్ని ప్రారంభించాలని మంత్రిని ఆహ్వానించారు.శివాలయం పరిధి లో ఉన్న కోనేరి అభివృద్ధి నిర్మాణ పనులకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని వారు మంత్రిని అభ్యర్థించారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.



## తాగునీటి సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించబోం

**జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)

తాగునీటి సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని ఎంత మాత్రమూ సహించబోనని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో గురువారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించి జిల్లాలో తాగునీరు సరఫరా అవుతున్న తీరుపై సమీక్షించారు. వచ్చే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని అధికారులను, సిబ్బందిని ఆమె ఆదేశించారు. అవసరమైన ఇతర శాఖలతో సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. అవసరమైన మోటార్ల మరమ్మతులు, విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. ఆయా విషయాల్లో ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్థానికంగా ఉన్న రక్షిత మంచినీటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అలా కాకుండా అవసరం లేని చోట ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసినట్లు తన దృష్టికి వస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా వివరాలను ప్రభుత్వం నిర్దేశించినట్లుగా ప్రత్యేక యాప్ లో మాత్రమే నమోదు చేయాలని చెప్పారు. అలా విరుద్ధంగా నోట్ క్యామ్ లో నమోదు చేస్తే అందుకు బాధ్యులైన అధికారులే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. తాగునీటి సమస్య ఉందని ప్రజలు కాల్ సెంటరుకుగానీ, అధికారులకుకానీ ఫోన్ చేస్తే వారితో దురుసుగా ప్రవర్తించినట్లు గుర్తిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. స్థానికంగా ఉన్న పైప్ లైన్ల మరమ్మతుల పనుల పురోగతిపై ఈ సందర్భంగా ఆమె ఆరా తీశారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకరరావు, పబ్లిక్ హెల్త్ ఈఈ శ్రీనివాస సంజయ్, మున్సిపల్ కమిషనర్లు, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈలు, డిఈఈలు, ఏఈఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మన మిత్ర, శక్తి యాప్‌ల పై విస్తృత అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మన మిత్ర (వాట్సాప్ గవర్నెన్స్), శక్తి యాప్ లపై క్షేత్ర స్థాయిలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మన మిత్ర (వాట్సాప్ గవర్నెన్స్), శక్తి యాప్‌లపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన బ్రోచర్ ను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకట నాయుడు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, ఇరిగేషన్ ఎస్ ఈ వరలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌కి అదనంగా ఫండ్స్ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)

తిరుపతి పట్టణంలో జరిగిన 16వ ఆర్థిక సంఘ సమీక్ష సమావేశంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌కి అదనంగా ఫండ్స్ ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా 16 ఆర్థిక సంఘం చైర్ పర్సన్ వారికి విన్నవించారు. ఈ సమీక్ష సమావేశంలో 16వ ఆర్థిక సంఘం చైర్పర్సన్ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సిడిఎంఏ, వివిధ కార్పొరేషన్ మేయర్లు, చైర్మన్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


# పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించే దిశగా కృషి చేయాలి

**శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు**
**ప్రాపర్టీ నేరాల కట్టడి, నిందితుల గుర్తింపు,**
**రికవరీకి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలి**
**మహిళల భద్రతకు ప్రాధాన్యత నిచ్చి**
**వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించండి**
**మాదక ద్రవ్యాల అనర్థాలపై విద్యార్థులు,**
**ప్రజల్లో విరివిగా అవగాహన చేయండి**
**కేసులు సులువుగా చేధించుటకు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి**
**నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)**

ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ ఐజి బాలరాజు జిల్లాలో జరిగిన నేర సమీక్ష సమావేశాన్ని జూమ్ వీడియో కాన్ఫరెన్స్‌లో సిసిటిఎన్ఎస్ ద్వారా పర్యవేక్షించారు. నేరాలు చేదించుటకు సాంకేతికతను అందిపుచ్చుకోనేందుకు పలు సూచనలు చేశారు. సాంకేతికను బాగా ఉపయోగించుకొని ప్రకాశం జిల్లా మంచి పురోగతి సాధించిందని జిల్లా ఎస్పీని అభినందించారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ సూచించారు. నెలవారీ నేరసమీక్షాలో భాగంగా జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ గురువారం మార్కాపురంలోని సౌజన్య కన్వెన్షన్ హాల్ లో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పోలీస్ స్టేషన్ వారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై జిల్లా ఎస్పీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా స్టేషన్ పరిధిలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, శారీరక నేరాలు, ప్రాపర్టీ నేరాలు, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, ఎన్‌బీ డబ్ల్యూఎస్, ఎఫ్ఎస్ఎల్ లేదా ఆర్ఎఫ్ఎస్ఎల్ పెండింగ్, సీసీటీఎన్ఎస్ ఎంసీఆర్, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదలైన అంశాలపై పోలీస్ అధికారులతో సమీక్షించి ఎస్పీ పోలీస్ అధికారులకు పలుసూచనలు, సలహాలు చేశారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి చొరవ చూపించి వాటి సంఖ్యను తగించేలా కృషి చేయాలన్నారు. ఆర్ఎఫ్ఎస్ఎల్, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులను త్వరితగతిన తెప్పించుకుని పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే ఎన్‌బీడబ్ల్యూ వారెంట్స్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామ సందర్శన తప్పనిసరిగా చేయాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు అందుబాటులో టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్ధతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని సూచించారు. చెడు నడతకల వారిపై చట్టపరంగా వ్యవహరించడంతో పాటు వారిపై





నిరంతరం నిఘా ఉంచాలని, ఎక్కువ నేరాలకు పాల్పడే వారి పై పీడీ యాక్ట్ ప్రతిపాదనలు పంపించాలని, బాలికలు, మహిళల కేసుల్లో అలసత్వం వహించకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పాఠశాలు, కళాశాలలు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించాలని, గుడ్ టచ్ బ్యాట్ టచ్ పై విద్యార్థినిలకు అవగాహన కల్పించాలని సూచించారు. స్టేషన్ పరిధిలో నిరంతరం వాహనాలు తనిఖీలు నిర్వహించాలని, ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లు తనిఖీలు చేపట్టాలన్నారు.

ప్రాపర్టీ నేరాల్లో నిందితులను పట్టుకోడానికి , దొంగిలించబడిన సొత్తును రికవరీ చేయుటకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, జైలు రిలీజ్డ్ మానిటరింగ్ ద్వారా పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, దొంగతనాలు, దోపిడీల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, విజిబుల్ పోలీసింగ్ చేస్తూ, నైట్ బీట్స్ బలోపేతం చేసి తనిఖీలు నిర్వహించాలన్నారు. నేర నియంత్రణలో భాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో, గ్రామాలలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రతపై అవగాహన సమావేశాలు నిర్వహించాలని, గుట్కా, మట్కా, బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శక్తి కాల్స్ పై వెంటనే స్పందించాలని అధికారులకు సూచించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో మెదులుతూ అంకితభావంతో విధులు నిర్వహించాలని, సమర్థవంతమైన సేవల ద్వారా జిల్లా పోలీస్‌శాఖకు మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిఎస్పీలు శ్రీనివాసరావు, లక్ష్మి నారాయణ, సాయి ఈశ్వర్ యశ్వంత్, నాగరాజు, రమణ కుమార్, ఎస్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డీసీఆర్‌బీ సీఐ దేవ ప్రభాకర్, ఐటి కోర్ సీఐ వి సూర్యనారాయణ, సీఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

**తిరుపతిలోని కలెక్టర్ కార్యాలయం నందు జరిగిన**
**16 ఫైనాన్స్ కమిషన్ సమావేశంలో**
**మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**






**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 17)**

తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో 16వ ఫైనాన్స్ కమిషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రంలోని 15 మంది మేయర్లు ,మున్సిపల్ చైర్మన్లతో స్థానిక సంస్థలు బలపడుటకు , అభివృద్ధిపై సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశానికి కనిగిరి మున్సిపల్ చైర్మన్ ఆహ్వానం అందడంతో ఆయన తిరుపతిలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి సాధ్యమైనంత ఎక్కువ నిధులు మంజూరు చేయాలని కోరారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రతిపాదనలతో మంత్రి నారాయణ ద్వారా కనిగిరి మున్సిపల్ కార్యా లయ భవనమునకు రూ.6 కోట్లు, వెజిటబుల్ మార్కెట్ నిర్మాణమునకు రూ.3 కోట్లు, మటన్, ఫిష్ మార్కెట్ నిర్మాణమునకు రూ.3 కోట్లు , నూతన డ్రైనేజ్ కాలువల నిర్మాణమునకు రూ .4 కోట్లు మంజూరు చేసి అభి వృద్ధికి సహకరించాలని కోరారు. పట్టణంలో నీటి సరఫరాకు జనరల్ ఫండ్ కాకుండా ప్రత్యేకంగా ఏఎస్‌సీ గ్రాంట్ విడుదల చేయాలని సమావేశానికి హాజరైన 16వ ఫైనాన్స్ కమిషన్ ఆఫ్ ఇండియా డాక్టర్ అరవింద పనగరియను కోరారు. తొలుత రాష్ట్ర మున్సిపాలిటీల ప్రత్యేక కార్యదర్శి సురేష్ కుమార్‌తో సమావేశం జరిగింది.

## విద్యార్థులకు మంచి పౌష్టికాహారం తీసుకోవాలి





**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 17)**

పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా కొండపి ప్రభుత్వ జూనియర్ హైస్కూల్లో విద్యార్థులకు హైటు వెయిట్ బ్లడ్ టెస్ట్ బరువు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. తక్కువ ఉన్న విద్యార్థులకు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిడిపి మాధవి లత, సూపర్వైజర్ విక్టోరియా రాణి, ఏఎన్ఎం సుజాత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పై అవగాహన

**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 17)**

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా కొండపి మండలం అనకర్లపూడి గ్రామంలోని శాంతినికేతన్ హై స్కూల్ నందు విద్యార్థిని ,విద్యార్థులకు అగ్ని ప్రమాదం జరిగితే ఎలా మంటల్ని అదుపు చేయాలి, ప్రాణం నష్టం ఆస్తి నష్టం ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ ఫైర్ అయితే ఎలా మంటలను అదుపు చేయాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని స్కూల్లోని 1300 మంది విద్యార్థులకు 60 మంది స్కూలు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.





## టీబీ రహిత దేశంగా చేయాలి

**మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలరావు**




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)**

ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాలలో మెడికల్ కాలేజీ బోధన , బోధనేతన సిబ్బందికి సి.వై. టి.బి స్కిన్ టెస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రములో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేడుకొండలరావు ఆధ్వర్యంలో సిబ్బందికి సి.వై. టి.బి స్కిన్ టెస్ట్ చేయడం జరిగింది. క్షయవ్యాధి ఒక వృత్తిపరమైన వ్యాధిగా అభివృద్ధి చెందే ప్రమాదం ఆరోగ్య సంరక్షణ కార్మికులలో బాగా స్థిరపడింది). రోగనిర్ధారణ, గుర్తించబడని అంటు టి.బి వ్యాధి ఉన్న రోగులకు తరచుగా బహిర్గతం కావడం వల్ల ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రోగులకు ఇంకా చికిత్స అందించకపోతే లేదా చికిత్స అసమర్ధంగా ఉంటే, కొనసాగుతున్న ప్రసార ప్రమాదం ఉంది. స్థానిక టీబీ తో సంబంధం లేకుండా, ఆరోగ్య-సంరక్షణ సెట్టింగ్‌లలో టీబీ నుంచి టీబీ హెల్త్ కార్ వర్కస్ లకు ప్రసారం చేయడం ప్రపంచంలోని దాదాపు ప్రతి దేశం నుండి నివేదించబడింది. భారతదేశం నుండి జరిపిన అధ్యయనాలు కూడా ఆరోగ్య కార్యకర్తలలో టి.బి సంభవం గణనీయంగా ఎక్కువగా ఉన్నట్లు చూపించాయి. ప్రసార ప్రమాదం సెట్టింగ్, వృత్తిపరమైన సమూహం, టి.బి భారం, రోగుల జనాభా మరియు టి.బి సంక్రమణ నియంత్రణ చర్యల ప్రభావం ద్వారా మారుతూ ఉంటుంది.ప్రమాదం ఎక్కువగా ఉన్న మొదటి వృత్తిపరమైన సమూహంగా నర్సులు గుర్తించబడ్డారు, ఇది వారికి, రోగులకు మధ్య సుదీర్ఘమైన తరచుగా సన్నిహిత సంబంధాన్ని కలిగి ఉండటంలో ఆశ్చర్యం లేదు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేడుకొండలరావు మాట్లాడుతూ భవిషత్ లో భారతదేశాని టీబీ రహిత దేశంగా చేయాలని తలంపుతో ఈ కార్యక్రమమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా టిబి లెప్రసీ ఎయిడ్స్ ఇంచార్జ్ డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ లేటెంట్ టిబి కనుగొనడానికి సి.వై. టి.బి స్కిన్ టెస్ట్ ఉపయోగపడుతుందని ఈ టెస్ట్ ముంజేతికి 0.1 ఎం.యల్ ద్వారా పరీక్ష చేసి 42 నుంచి 72 గంటలలోపల పరీక్షచేసిన ప్రాంతంలో 5 యమ్.యమ్ ఉంటె వారికీ టి.బి ఇంఫాషన్ అని గుర్తించి వారికీ గళ్ళ పరీక్ష మరియు ఎక్సరే పరీక్ష చేసి వీటిలో పాజిటివ్ కనుక వచ్చినట్లు అయితే వారికీ టి.బి. కి సంబందించిన మందులను పెట్టడం జరుగుతుంది అని ఇది కేవలం టిబికి సంబందించిన ప్రధమిక దశలోనే సి.వై. టి.బి స్కిన్ టెస్ట్ మాత్రమే నన్ని తెలిపారు. మెడికల్ కాలేజీ బోధన, బోధనేతన సిబ్బందికి, అందరు ఫ్రంట్ లైన్ వర్కర్స్ విధిగా పరీక్ష చేసుకోవాలని తెలిపారు. డాక్టర్ టి. వెంకటేశ్వర్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి మాట్లాడుతూ ప్రతి ఫ్రంట్ లైన్ వర్కర్స్ విధిగా పరీక్ష చేసుకోవాలని భారత దేశాన్ని టి.బి.రహిత దేశంగా నిర్మించాలని ఉదేశ్యంతో ప్రతి ఒక్కరు ఈ పరీక్ష చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమార్ డిప్యూటీ సూపెర్డెంట్, డాక్టర్ మాధవీలత సి.ఎస్.ఆర్.యమ్.ఓ. డాక్టర్ తిరుమలరావు ఎస్.పి.యమ్.హెచ్.ఓ.డి, పి. సాంబశివరావు పాలమానాలజీ డిపార్ట్మెంట్, ఎస్.రత్నాకుమారి టి.బి. జిల్లా కోర్డినేటర్, సురేష్ బాబు, కోటేశ్వరావు, కాలేషాబాబు, జయరామిరెడ్డి, డి. శ్రీనివాసులు జిల్లా మాస్ మీడియా అధికారి. జిల్లా వైద్య ,ఆరోగ్యశాఖాధికారి ఒంగోలు , ప్రకాశం జిల్లా పేర్కొన్నారు.




## గురుకులాల్లో విద్యా ప్రమాణాలు పెంచండి

**ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు**

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 17)**

ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, కేజీబీవీ విద్యాలయాలు, మోడల్ స్కూల్లో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపరచాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండలోని కార్యాలయంలో గురువారం కేజీబీవీ, మోడల్స్ స్కూల్, మరియు రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీల ప్రిన్సిపాల్‌లతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాల్లో 1000కి 970 మార్కులు సాధించిన చీకటి గల పాలెం మోడల్ స్కూల్ విద్యార్థి పమ్మి కీర్తనను చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అభినందించారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, మంత్రి లోకేష్ ఆశయాల ప్రకారం ప్రాథమిక విద్య నుంచి విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, విలువలతో కూడిన విద్యను అందించాలని చీఫ్ విప్ జీవి అన్నారు.





## కిషోర బాలికల ఆరోగ్య సదస్సు





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 17)**

గురువారం కంచర్ల వారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.వి .ఎస్. పార్వతి ఆధ్వర్యంలో “పాఠశాల కిషోర బాలికల ఆరోగ్య సదస్సు”ను నిర్వహించారు. పార్వతి మాట్లాడుతూ బాలికలకు శక్తిని, పెరుగుదలను, రక్షణను ఇచ్చే పోషక పదార్థాలైన చిరుధాన్యాలు, నూనెలు, పాలు, మాంసం, గుడ్లు, ఆకుకూరలు ,పండ్లు, కూరగాయలు కలిగిన సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. శారీరక మానసిక, సామాజిక ఆరోగ్యం,రుతుక్రమం, వ్యక్తిగత పరిశుభ్రత, వ్యాయామం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు గురించి అవగాహన కల్పించడ మైనది. గురువాజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఎన్. తులసీదాస్ బాలికలలో ఎక్కువ మంది రక్తహీనత( ఎనీమియా)కు గురవుతున్నారని దాని లక్షణాలు, కారణాలు, నివారణ చర్యలను తెలియజేసిరి .ఆరోగ్య సిబ్బంది తో బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు. రక్తహీనత గల బాలికలు పోషకాహారంతో పాటు, ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు క్రమం తప్పకుండా తీసుకోవాలని డాక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. విజయభాస్కర్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కే పద్మ కుమారి హెల్త్ సూపర్వైజర్ పి నాగ మునెమ్మ, ఏఎన్ఎం వి మేరమ్మ, ఎమ్ ఎల్ హెచ్ పి వై కవిత, ఆశ వర్కర్ వి సుజాత, మహిళా పోలీస్ బి శాంతకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు పి కళ్యాణి, శైలజ, రమణమ్మ, పాఠశాల బాలికలు పాల్గొన్నారు.

## జనాబ్ హసన్ బాషాని కలిసిన అద్దంకి నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా




**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 17)**

ఇటీవల ఏపీ హజ్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన జనాబ్ హసన్ బాషాని గుంటూరులోని ఆయన కార్యాలయంలో అద్దంకి నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా, బడావలి, రఫీ, బషీర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హాజీ హసన్ బాషా నాయకత్వంలో హజ్ కమిటీ యాత్రికులకు నిబద్ధతతో, పారదర్శకంగా సేవలు అందించి ముస్లిం సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## 'కందుకూరి' విశిష్ట పురస్కారం అందుకున్న

# సీనియర్ జర్నలిస్ట్ 'పొగర్తి నాగేశ్వరరావు'

### నాటక రంగంలో అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా ప్రభుత్వ పురస్కారం





(షణ్ముఖ వెలుగు, గుంటూరు, ఏప్రిల్ 17)

నాటక రంగంలో అత్యుత్తమ సేవలందిస్తున్న కళాకారులు, సాంకేతిక నిపుణులు, రచయితలు, దర్శకులకు రాష్ట్ర ఫిలిం, టెలివిజన్ అండ్ థియేటర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రకటించిన కందుకూరి విశిష్ట పురస్కారాల్లో పొగర్తి నాగేశ్వరరావును జిల్లా స్థాయి పురస్కారం వరించింది. కందుకూరి విశిష్ట పురస్కారానికి గుంటూరుకు చెందిన ప్రముఖ కళాకారుడు, సీనియర్ జర్నలిస్టు పొగర్తి నాగేశ్వరరావు ఎంపికయ్యారు. రాష్ట్ర ఫిలిం, టెలివిజన్ అండ్ థియేటర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన తెలుగు నాటకరంగ దినోత్సవం కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ప్రముఖ సినీ రచయిత, కందుకూరి పురస్కారాల ఎంపిక కమిటీ చైర్మన్ బుర్రా సాయి మాధవ్, ఎఫ్‌డీసీ మేనేజింగ్ డైరెక్టర్ హిమాన్షు శుక్ల చేతుల మీదుగా అందుకున్నారు. ప్రభుత్వం నుంచి కందుకూరి పురస్కారం ప్రశంశా పత్రంతో పాటు రూ.10వేల నగదు బహుమతిని కూడా పొగర్తి నాగేశ్వరరావు అందజేశారు. గుంటూరు నగరానికి చెందిన పొగర్తి నాగేశ్వరరావు గత 26 సంవత్సరాలుగా సీనియర్ జర్నలిస్టుగా పలు ప్రముఖ దినపత్రికల్లో ఉన్నతస్థాయిలో పనిచేస్తూ అందరికీ చిరపరిచితులే.. ప్రవృత్తిగా నాటక రంగాన్ని ఎంచుకుని గత 18 ఏళ్లుగా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలతో పాటు పలు సామాజిక, ప్రజా సమస్యలపై ఆధునిక నాటికల ప్రదర్శనలు ఇచ్చారు. తెలుగు నాటకరంగం నుంచి జాతీయ, అంతర్జాతీయ రంగ వేదికలపై జరిగిన సాంఘిక నాటిక, నాటక ప్రదర్శనల్లో పాల్గొంటూ ఓ విభిన్న నటుడిగా ప్రేక్షకుల మన్ననలు అందుకుంటున్నారు. అదేవిధంగా లఘుచిత్రాలు, సినిమాల్లోనూ నటిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. రేడియో, దూరదర్శన్, ప్రైవేటు ఛానళ్లలో 60కి పైగా కార్యక్రమాల్లో నటించారు. నాటక రంగంలో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఇది వరకే అనేక సంస్థలు నటభూషణ, ఉత్తమ నటుడు, ఉగాది ప్రతిభ, విశిష్ట పురస్కారాలను కూడా అందించారు.

**'ఇదీ సంగతి..' ఎమ్మెల్యేల హాస్యవల్లరి రచయిత ఇతనే..**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నడూ లేనంత ఆనందంతో నవ్వి నవ్వి.. కుర్చీలోంచి లేచి మరీ చప్పట్లు కొడుతూ సంబర పడటాన్ని ఇటీవల విజయవాడలో శాసనసభ, మండలి సభ్యుల క్రీడా పోటీల ముగింపు వేడుకల్లో చూశాం కదా.. స్పీకర్ అయ్యన్న పాత్రుడు, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్ సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు.. పొట్ట చెక్కలయ్యేలా నవ్వి హాస్యాన్ని ఆస్వాదించిన.. అద్భుతమైన సన్నివేశం ఆవిష్కృతమైన సంగతి తెలిసిందే కదా.. ఆ ఎమ్మెల్యేలు చేసిన "ఇదీ..సంగతి.." హాస్యవల్లరి రచయితగా గుంటూరుకు చెందిన సీనియర్ జర్నలిస్టు పొగర్తి నాగేశ్వరరావు పనిచేశారు. అందర్నీ నవ్వించి మెప్పించిన రచయితగా, సహాయ దర్శకునిగా పొగర్తి నాగేశ్వరరావును గుర్తించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారి చేతుల గౌరవ సన్మానం చేశారు. ప్రభుత్వం తరపున అదే కార్యక్రమంలో జ్ఞాపికను అందజేశారు. ప్రస్తుతం యూ ట్యూబ్, ఇన్ స్టా, ట్విట్టర్ సహా సోషల్ మీడియా ట్రెండింగ్ లో ఈ హాస్యవల్లరి సన్నివేశాలు చక్కర్లు కొడుతున్నాయి. కడుపుబ్బా నవ్వించిన ఈ సన్నివేశాలు జబర్దస్త్ ప్రోగ్రాంను మించిన హాస్యాన్ని పండించాయని నెటిజన్లు చెబుతున్నారు. ప్రభుత్వం తరపున ప్రతిష్టాత్మక కందుకూరి విశిష్ట పురస్కారానికి తనను ఎంపిక చేసినందుకు పొగర్తి నాగేశ్వరరావు సంతృప్తిని వ్యక్తం చేస్తూ... ఏపీ చలనచిత్ర టీవీ నాటకరంగ అభివృద్ధి సంస్థకు, అవార్డ్స్ ఎంపిక జ్యూరీ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, జర్నలిస్టులు, గుంటూరు నగర ప్రముఖులు పొగర్తి నాగేశ్వరరావును అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలి

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)

ఒంగోలు నగరంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు కోరారు. ఒంగోల్లోని పార్టీ కార్యాలయంలో 19, 20, 22, 23 డివిజన్లకు చెందిన కుటుంబ సాధికార సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందేలా చూడాలన్నారు. ప్రతి ఇంటినీ సందర్శించి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా, ఇంకా ఎవరికైనా అందాల్సి ఉందా అనే విషయాన్ని సేకరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆయా డివిజన్లకు చెందిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, బూత్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

## పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ వర్ధంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 17)

స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు బి. వెంకటరావు అధ్యక్షతన సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి నిర్వహించడం జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ యొక్క సేవలను గుర్తుచేసుకొని, ఉపాధ్యాయ వృత్తికి ఆయన గొప్ప మార్గదర్శకుడని కొనియాడారు. సాధారణ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చి రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతి పదవి చేపట్టి, తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టి, భారతదేశపు అత్యంత క్లిష్టకాలంలో ప్రధానులకు మార్గనిర్దేశం చేసిన ఘనుడు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థిని ,విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## నాటు సారాను నిర్మూలించండి

### ఎక్సైజ్ అధికారులకు ఆదేశాలు జారీ

### ఆకస్మికంగా ఎక్సైజ్ స్టేషన్‌ను సందర్శించిన అధికారులు

(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 17)

కంభం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్‌ను గురువారం కే హేమంత్ నాగరాజు, డిప్యూటీ కమిషనర్, ప్రొహిబిషన్, ఎక్సైజ్, ఒంగోలు వారు, మార్కాపురం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ దాసరి బాలయ్యతో కలిసి కంభం ఎక్సైజ్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు, స్టేషన్‌లో రికార్డులు తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. అనంతరం నాటుసారా నిర్మూలన కోసం ప్రారంభించిన నవోదయం 2.0 కార్యక్రమం అమలు గురించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంభం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 2 గ్రామాలు లో నాటు సారా తయారీ, అమ్మకాలు ఉన్నాయని గ్రామ స్థాయి, మండల స్థాయి కమిటీ ల సహకారం తో సారా నిర్మూలన కొరకు కృషి చేస్తున్నామని, ఇందుకు రెవెన్యూ ,పోలీసు శాఖల సహకారం తీసుకుంటున్నామన్నారు. నల్ల బెల్లం అమ్మేవారికి అవగాహన కార్యక్రమాలను నిర్వహించి సారా తయారీ దారులకు బెల్లం అమ్మకుండా నియంత్రిస్తున్నామని, గ్రామాలలో అవగాహన సదస్సులు, ప్రచార రథం ద్వారా నాటు సారా నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎవరైతే పేదరికంలో ఉండి జీవనోపాధి కొరకు ఈ వృత్తి లో కొనసాగుతున్నారో అలాంటి వారికి ప్రభుత్వం పునరావాసం కోసం పథకాలను ఇచ్చి వారిని నాటు సారా కాయకుండా, అమ్మకుండా నిరోధించుటకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. నాటు సారా తయారు చేయడం, అమ్మడం, కలిగి ఉండడం ప్రొహిబిషన్ చట్ట రీత్యా నేరం అని దానిని అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. పదే పదే ఈ నేరాలకు పాల్పడేవారిపై ప్రివెన్షన్ డిటెన్షన్ యాక్ట్ (పీడీ యాక్ట్) కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిబ్బందికి పలు సూచనలు చేస్తూ మద్యం దుకాణాలు వద్ద ఆర్డర్లీ నెస్ గురించి, క్యూఆర్ కోడ్‌తో చెక్ చేయడం, దుకాణాల వద్ద బహిరంగ మద్యపానం లేకుండా చూడాలని, షాప్ పరిసరాలు శుభ్రంగాఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, మార్కాపురం, దాసరి బాలయ్య, కంభం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ కొండారెడ్డి, ఎస్ఐ కె ప్రేమ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



## నీటితొట్టెల నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)

వేసవి దృష్ట్యా పశువులకు దాహం తీర్చే నీటితొట్టెల నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా హెచ్చరించారు. గురువారం ప్రకాశం భవనంలో డ్వామా అధికారులతోనూ, ఎంపీడీవోలతోనూ ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల పురోగతిపై సమీక్షించారు. ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న నీటితొట్టెల నిర్మాణంలో జాప్యాన్ని సహించబోనని కలెక్టర్ స్పష్టం చేశారు. మంజూరైన నీటితొట్టెల నిర్మాణాలను ఈ నెల 22వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. వీటితో పాటు ఫారం పాండ్స్ నిర్మాణంపైనా దృష్టి సారించాలని చెప్పారు. ఉపాధి హామీ పనులు చేపట్టడానికి వేసవి కాలం అనుకూలం అయినందున పనుల్లో స్పష్టమైన పురోగతి కనిపించాలని అన్నారు. వచ్చే మూడు నెలలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. లేబర్ మొబిలైజేషన్ పైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. మెటీరియల్ కాంపోనెంట్ నిధుల మంజూరుకు లేబర్ మొబిలైజేషన్ కీలకం అని ఆమె స్పష్టం చేశారు. కూలీలకు రోజువారి సగటు వేతనం రూ. 290 కు తగ్గకుండా చూడాలని చెప్పారు. చేపట్టిన పనులను ఎప్పటికప్పుడు యాప్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ విషయాల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. సిబ్బంది ప్రతిరోజూ ఫీల్డ్ లో ఉండాలని ఆమె స్పష్టం చేశారు. కాగా , ఆయా పనులలో పురోగతిని పి.డీ. జోసఫ్ కుమార్ కలెక్టరుకు వివరించారు. ఈ సమావేశంలో ఏ.పి.డి.లు, ఏ.పి.ఓ.లు, ఈ.సి.లు పాల్గొన్నారు.



## యూనిక్ అకాడమీ మొదటి వార్షికోత్సవంలో పాల్గొన్న ఆకుపాటి










(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 17)

పామూరు పట్టణంలోని యూనిక్ అకాడమీ మొదటి వార్షికోవత్సవం సందర్భంగా వారి ఆహ్వానం మేరకు ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ పాల్గొని కార్యక్రమంను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఈ కోచింగ్ సెంటర్ లో శిక్షణ పొంది నవోదయ పాఠశాలకు ఎంపికైన డి శరణ్యను, ప్రతిభ కనపరిచిన విద్యార్థిని, విద్యార్థులను ఆకుపాటి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నీరుకట్టు రసూల్, పుప్పాల రాంమూర్తి నాయుడు, ఇనిస్టిట్యూట్ డైరక్టర్‌లు జెవి నవీన్, ఎమ్ రాజేష్, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ సమస్యకు నేటితో పరిష్కారం

### కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 17)

కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ పై గురువారం మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఎస్సీలను ఏ బి సి డి లుగా వర్గీకరించాలనే డిమాండ్‌తో పద్మ శ్రీ మందా కృష్ణ మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పేరుతో ఉద్యమాన్ని మొదలుపెడితే ఆనాటి నుండే ఎస్సీ వర్గీకరణకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని ప్రకటించడమే గాక అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన ఏకైక నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని టీడీపీ నాయకులు అన్నారు. 1999 - 2004 మధ్యకాలంలో ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీలను ఏబిసిడిలు గా వర్గీకరించి ఎస్సీల మధ్య విభేదాలు లేకుండా విద్య ఉద్యోగ రంగాలలో సమన్యాయం చేశారన్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని సుప్రీంకోర్టు ద్వారా వర్గీకరణను రద్దు చేయడం జరిగిందని తద్వారా మలిదశ ఉద్యమాన్ని మొదలుపెట్టిన మంద కృష్ణ మాదిగకు చంద్రబాబు నాయుడు సహకారం అందించి మాదిగలకు అండగా నిలిచారు. 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాదిగలకు సంక్షేమ రంగాలలో అవకాశాలు కల్పించాలనే సహృదయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీవో నెంబర్ 25 తీసుకువచ్చి ఎస్సీలకు సమన్యాయం చేశారు. 2024 ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు వర్గీకరణ చేసుకునే




అవకాశం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని తీర్పునివ్వడం ద్వారా ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసి సమన్యాయం చేయాలనే ఆలోచనతో డాక్టర్ రాజీవ్ రంజాన్ మిశ్రా తో ఏకసభ్య కమిషన్ ను నియమించడం ద్వారా ఉమ్మడి 13 జిల్లాలలో పర్యటించిన కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన వెంటనే ఎస్సీలను ఏ బి సి మూడు గ్రూపులుగా క్యాబినెట్ ఆమోదంతో ఆర్డినెన్స్ ద్వారా వర్గీకరణ చేయడం జరిగిందని ఎస్సీ వర్గీకరణ చేయడం ద్వారా ఎస్సీలలోని 59 ఉపకులాలకు సమన్యాయం జరిగిందని ఎస్సీలు సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణకు సహకరించిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మరియు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు ఎస్సీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమములో కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు ,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య ,నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, , ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ, గుడ్లూరు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు తాటిపర్తి రామకృష్ణ , మాజీ ఎంపీపీ కావలి ఏసుదాసు , పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పులి నాగరాజు , తెలుగుయువత అధ్యక్షులు బద్దిపూడి శిఖామణి , అక్కిలగుంట ప్రకాశం , ఆలూరి ఆనంద్ , సుదర్శి శ్యామ్ , పాలేటి కోటేశ్వరరావు , దార్ల సుబ్బారావు , మట్టిగుంట శ్రీనివాసరావు , దాసరి ప్రమోద్ , ఉచ్చులూరి సుబ్బారావు , నవరత్నం, మెండా లెనిన్ బాబు ఉచ్చులూరి నిరంజన్ , ఎండ్లూరి పుల్లయ్య, మాధవ, దార్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ప్రయోజనాలే లక్ష్యం

## జిల్లాలో రబీకి 3 లక్షల పైగా ఎకరాలకు సాగునీరు





**41 టీఎంసీలు నీటిని కేటాయిస్తూ సాగునీటి సలహా మండలి తీర్మానం**
**మే 5 నుంచి నీటి విడుదలకు చర్యల భవిష్యత్తు అవసరాల దృష్ట్యా నీటిని పొదుపుగా వాడుకోవాలి**
**సాగునీటి కేటాయింపుల్లో నీటి సంఘం అధ్యక్షుడు కీలక పాత్ర పోషించాలి**
**లష్కర్ల జీతాల బకాయిల చెల్లింపునకు కృషి చేస్తాం**
**జిల్లాలో మేజర్ ఇరిగేషన్ పనులకు రూ.18 కోట్లు**
**ఉపాధి హామీ ద్వారా మైనర్ ఇరిగేషన్ పనులు చేపడతాం**
**ఇరిగేషన్ అధికారులు బాధ్యతగా పనిచేయాలి**
**లేకుంటే చర్యలు తప్పవు....**
**రైతులందరూ ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలి**
**రైతుల అవసరాలకు తగ్గట్లు నాలుగు లక్షల విత్తనాలు సిద్ధం**
**జిల్లాలో చివరి ఎకరా వరకు సాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యం**
**మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 17)**

రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా జిల్లాలో రెండో పంట రబీకి సంబంధించి 3లక్షల పైగా ఎకరాలకు 41 టిఎంసిల నీటిని కేటాయిస్తూ సాగునీటి సలహామండలిలో తీర్మానించినట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. గురువారం ఉదయం నగరంలోని జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో జిల్లా సాగునీటి సలహామండలి సమావేశం జిల్లా కలెక్టర్ ఆనంద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, సర్వేపల్లి, నెల్లూరు రూరల్, కోవూరు, ఉదయగిరి, కావలి ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కాకర్ల సురేష్, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, ప్రాజెక్టు, డిస్ట్రిబ్యూటరీ, నీటిసంఘాల అధ్యక్షులు, రైతుసంఘాల నాయకులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమశిల, కండలేరు జలాశయాల్లో ప్రస్తుత నీటి నిల్వలు, ఎంతమేర రబీ పంటకు నీటిని కేటాయించాలి, చెన్నై, తిరుపతికి తెలుగుగంగ ద్వారా నీటి కేటాయింపులు, సాగునీటి కాలువల నిర్వహణ, పూడికతీత, గుర్రపుడెక్క తొలగింపు, లష్కర్లకు జీతాల బకాయిల చెల్లింపు మొదల్కెన అంశాలపై మంత్రి ఆనం, ఎమ్మెల్యేలు, జిల్లాలో నూతనంగా ఎన్నికైన నీటి సంఘాల అధ్యక్షులు ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన నీటిసంఘాల అధ్యక్షులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సుమారు ఆరేళ్ల అనంతరం తమ ప్రభుత్వం నీటిసంఘాలకు అధ్యక్షులను, సభ్యులను నియమించినట్లు చెప్పారు. రైతులకు అన్నివిధాలా అండగా వుండాలనే ప్రధానలక్ష్యంతోనే నీటిసంఘాలకు ఎన్నికలు నిర్వహించినట్లు చెప్పారు. నీటి సంఘాల అధ్యక్షులందరూ సాగునీటి యాజమాన్యంలో కీలక భూమిక పోషించాలని మంత్రి పిలుపునిచ్చారు. రబీ పంట అవసరాల మేరకు ఏ ప్రాంతాల్లో నీరు ఎక్కువగా కావాలి, ఎక్కడ తక్కువగా కావాలో అంచనా వేసి ఎమ్మెల్యేలు, రైతుల సూచనల మేరకు నీటిని విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. మే నెల 5వ తేదీ నుంచి సోమశిల జలాశయం నుంచి నీటిని పంట కాలువలకు విడుదల చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుతం సోమశిల జలాశయం పరిధిలో 52.653 టిఎంసీల నీటినిల్వ, కనిగిరి మరియు సర్వేపల్లి రిజరాయర్లలో 3.615 టిఎంసిల నీటి నిల్వ కలిపి మొత్తం 56.268 టిఎంసిల నీటినిల్వలో డెడ్ స్టోరేజి 7,500టిఎంసిలు, నీటి ఆవిరి 1500 టిఎంసిలు, నెల్లూరు కార్పొరేషన్, కావలి, అల్లూరు, ఆత్మకూరు తదితర పట్టణాల తాగునీటి అవసరాలకు 3,500 టిఎంసిలు మొత్తం 12.500 టిఎంసిల నీరు మినహాయించగా 43.768 టిఎంసిల నీటి లభ్యత ఉన్నట్లు మంత్రి చెప్పారు. ఇందులో సుమారు 36 టిఎంసిల వరకు నీటిని పొదుపుగా రబీ పంట సాగునీటి అవసరాలకు వినియోగించుకుని 10టిఎంసిల నీటిని భవిష్యత్ అవసరాలు, రాబోయే ఖరీఫ్ పంట కోసం నీటిని నిల్వచేసుకునేలా ప్రణాళికాబద్ధంగా నీటిని వాడుకునేందుకు అందరూ సహకరించాలని మంత్రి కోరారు. ఈ నీటి లభ్యత ఆధారంగా పెన్నా డెల్టా ఆయకట్టుకు 2లక్షల ఎకరములకు, కనుపూరు కాలువ 25వేల ఎకరాలు, సోమశిల ప్రాజెక్టు కాలువ కింద 1.44లక్షల ఎకరములు మొత్తం 3.69 లక్షల ఎకరాల ఆయకట్టుకు 43.42 టిఎంసిల నీటి కేటాయింపును అధికారులు ప్రతిపాదించగా, ఐఎబీ సమావేశంలో ఎమ్మెల్యేలు, నీటి సంఘాల అధ్యక్షులు అందరి ఆమోదం మేరకు రెండో పంట రబీకి సుమారు 3లక్షల పైగా ఎకరాలకు 41 టిఎంసిల నీటిని కేటాయించాలని తీర్మానించినట్లు చెప్పారు. ఈ మూడునెలలు ఇరిగేషన్ అధికారులు నీటిసంఘాల అధ్యక్షులతో కలిసి రైతులకు సక్రమంగా నీటిని అందించాలని, ఎక్కడ్కెనా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించినా, అక్రమాలకు పాల్పడినా ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తే లేదని మంత్రి హెచ్చరించారు. మనమంతా కూడా రైతులకు నీరు అందించడమే ప్రధానలక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో మేజర్, మైనర్ ఇరిగేషన్ పనులకు ప్రభుత్వం 18కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్న మంత్రి ఆనం, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నీటిసంఘాల అధ్యక్షుల సలహాల మేరకు ప్రాధాన్యతాక్రమంగా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. మైనర్ ఇరిగేషన్ కాలువల పూడికతీత, గుర్రపుడెక్క తొలగింపు పనులను ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టనున్నట్లు మంత్రి చెప్పారు. ఎంపిడివోలు, డ్వామా సిబ్బంది, ఇరిగేషన్, నీటిసంఘాల అధ్యక్షుల సమన్వయంతో ఈ పనులు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో సాగునీటికాలువ పరిధిలో రైతులు రూ.38కోట్ల నీటిపన్ను బకాయిలు చెల్లించాలని మంత్రి ఆనం చెప్పారు. ఈ పన్ను బకాయిలు వసూల్కెతే ఆ నిధులను జిల్లాలో కాలువల మెయింటెనెన్స్‌కు మనమే వినియోగించుకోవచ్చన్నారు. ఈ పన్నుల వసూలుకు నీటిసంఘాల అధ్యక్షులు సహకారం అందించాలన్నారు. రైతులందరూ తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలు వేసేలా వ్యవసాయాధికారులు ఈనెల 21 నుంచి 30వరకు ముమ్మరంగా అవగాహన సదస్సులుఆ నిర్వహించాలని ఆదేశించారు. అన్నిరకాల విత్తనాలను సిద్ధంగా చేసుకోవాలని, ఎక్కడ్కెనా విత్తనాల కొరత వుంటే ముందగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన విత్తనాలు అందుబాటులో వుంచుకోవాలని సూచించారు. 4లక్షల ఎకరాలకు తక్కువ కాకుండా ధాన్యం విత్తనాలను సిద్ధం చేసుకోవాలన్నారు. లష్కర్ల జీతాల బకాయిల చెల్లింపు విషయమై నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారిస్తామని మంత్రి చెప్పారు. జిల్లాలో సుమారు 4.68 కోట్ల బకాయిలు లష్కర్లకు చెల్లించాల్సి వుందని, ఇవన్నీ గత ప్రభుత్వ బకాయిలన్నారు. ఏదేమైనా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి లష్కర్లకు జీతాలు చెల్లించడం తమ బాధ్యతగా మంత్రి చెప్పారు. శాసనసభ్యులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి చెప్పారు. జిల్లాలో ఖరీప్ ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి 191 కోట్ల రూపాయల విలువైన 1.09 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసినట్లు మంత్రి చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం విక్రయించిన 24 నుంచి 48 గంటల్లోనే రైతుల ఖాతాలకు నగదు జమచేశామని, రైతుల పట్ల తమ ప్రభుత్వానికి వున్న చిత్తశుద్ధికి ఇది ఒక నిదర్శనంగా మంత్రి ఆనం చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి, కూటమి ప్రభుత్వానికి మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. గత రెండు రోజుల క్రితం సర్వేపల్లి నియోజకవర్గంలో కురిసిన వర్షాలు, ఈదురుగాలులకు దెబ్బతిన్న పంటనష్టాన్ని అంచనా వేసి నివేదికను అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నివేదిక ఆధారంగా రైతులను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని మంత్రి చెప్పారు.

**నీటి సంఘాల అధ్యక్షులు కీలకంగా పనిచేయాలి : ఎమెల్యే సోమిరెడ్డి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సోమశిల, కండలేరు జలాశయాల్లో 100 టిఎంసీల నీటి నిల్వలు గల ఏకైక జిల్లా నెల్లూరుజిల్లా మాత్రమేనని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి అన్నారు. సాగునీటి నిర్వహణలో నీటి సంఘాల అధ్యక్షులు కీలకంగా పనిచేయాలన్నారు నీరు వృథాకాకుండా అవసరం మేరకు పొదుపుగా వాడుకోవాలని సూచించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సర్వేపల్లి, కృష్ణపట్నం కాలువల కింద చాలామంది రైతులు రెండో పంట వేయలేదన్నారు. పంటలు వేసిన రైతులకు మాత్రం ఇబ్బందులు లేకుండా నీటిని విడుదల చేయాలన్నారు. ప్రధాన కాలువల్లో పనులకు నిధులు మంజూరు కాగా, చిన్నకాలువల్లో ఉపాధిహామీ ద్వారా పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో పనులు చేయకుండానే బిల్లులు స్వాహా చేశారని మండిపడ్డారు. ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే 150కోట్లు కాజేశారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగోలేదని, ప్రభుత్వం మంజూరు చేసిన ప్రతిరూపాయిను కూడా వృథాకాకుండా పనులు చేయాలన్నారు.

**చివరి ఆయకట్టు వరకు నీరందించాలి : ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి**

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోనే అతిపెద్ద డెల్టా ప్రాంతం కోవూరు అని, 1.93 లక్షల మెట్రిక్ టన్నులతో కోవూరు నియోజకవర్గ రైతులు 500కోట్ల టర్నోవర్ సాధించినట్లు చెప్పారు. సకాలంలో వర్షాలు పడడం, ధాన్యం కొనుగోళ్లలో అధికారుల సహాయ సహకారాలతో రైతులు సుభిక్షంగా వున్నారన్నారు. కనిగిరి, జాఫర్ సాహెబ్ కాలువల్లో పూడికతీత పనులు చేయాలని కోరారు. చివరి ఆయకట్టు వరకు నీరు అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని, ఇదే తమ లక్ష్యంగా ఆమె చెప్పారు. అలాగే లష్కర్లకు జీతాలు చెల్లించేందుకు కృషిచేయాలని మంత్రి ఆనంను ప్రశాంతిరెడ్డి కోరారు.

**డిఆర్ ఛానల్ పనులు చేపట్టాలి : ఎమ్మెల్యే కృష్ణారెడ్డి**

ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారం చేపట్టిన తరువాత సకాలంలో వర్షాలు పడి అన్నదాతలు సంతోషంగా వున్నారన్నారు. కావలి కాలువ, దగదర్తి డిఆర్ ఛానల్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. డిఆర్ ఛానల్ పరిధిలో 70వేల ఎకరాలకు నీరందించాల్సి వుందన్నారు. సాగునీరు వదిలేందుకు ముందుగానే కాలువల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు. మే 10లోగా నీరు విడుదల చేయాలన్నారు.

**ఉదయగిరిని ప్రత్యేకంగా చూడాలి : ఎమ్మెల్యే కాకర్ల సురేష్**

మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా చూడాలని ఎమ్మెల్యే సురేష్ మంత్రి ఆనంను కోరారు. డిస్ట్రిబ్యూటరీ ఛానల్స్‌ను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలన్నారు. కాకుటూరు, కొండాపురం, గండిపాలెం ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. తన నియోజకవర్గంలో 149 నీటిసంఘాలు వున్నాయని, 8 మండలాలు వుండగా కేవలం 2 మండలాలకే సోమశిల జలాలు అందుతాయని, మిగిలిన 6 మండలాలు పూర్తిగా వర్షంపైనే ఆధారపడినట్లు ఎమ్మెల్యే సురేష్ వివరించారు. ఉదయగిరిని ప్రత్యేకంగా పరిగణించి నీటిని కేటాయించాలని, కాలువల మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. గండిపాలెం ప్రాజెక్టు నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలని కోరారు.

**స్వర్ణముఖికి 3 టిఎంసిలు కేటాయించాలి : ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్‌చక్రవర్తి**

తిరుపతి జిల్లా గూడూరు, సూళ్లూరుపేట, తిరుపతి పట్టణాలకు నీటిని 4.75 టిఎంసిలు కేటాయించడం చాలా సంతోషంగా వుందని, ఇందుకు మంత్రి ఆనంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి చెప్పారు. కోట, వాకాడు, చిట్టమూరు, నాయుడుపేట మండలాల ప్రధాన నీటివనరు అయిన స్వర్ణముఖి కింద 48చెరువులకు ఒకటిన్నర టిఎంసి, తాగునీటి అవసరాలకు 0.75 టిఎంసిలు కేటాయించినట్లు చెప్పారు. దీనిని 3 టిఎంసీలకు పెంచాలని కల్యాణ్ చక్రవర్తిని మంత్రిని కోరారు. ఈ సమావేశంలో సోమశిల, పెన్నాడెల్టా, కందుకూరు కెనాల్ ప్రాజెక్టు కమిటీల చ్కెర్మన్లు కేశవచౌదరి, రాజగోపాల్, మస్తానయ్య, కందుకూరు సబ్‌కలెక్టర్ శ్రీపూజ, ఆత్మకూరు ఆర్డీవో పావని, ఇరిగేషన్, సోమశిల, తెలుగుగంగ ఎస్ఈలు దేశ్‌నాయక్,

# 2025-2026 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు పూర్తి చేయండి

**(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, ఏప్రిల్ 17)**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూజెండ్ల నందు, నూజెండ్ల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి సూపర్వైజర్స్, టీచర్ల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖాధికారి సాంబశివరావు మాట్లాడుతూ పల్నాడు జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారుల ఆదేశాల మేరకు 2025- 26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియ ఈనెల 20వ తేదీ లోగా పూర్తి చేయాలన్నారు. ఈ విద్యా సంవత్సరం మన మండలంలోని పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య మరింత పెంచాలని, నూతనంగా చేరిన విద్యార్థుల సంఖ్యతో మన మండలాన్ని పల్నాడు జిల్లాలో ముందు ఉంచాలని కోరారు. మరొక మండల విద్యాశాఖాధికారి నలబోలు రవిచంద్ర మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు తగ్గుతున్నదని, వచ్చే విద్యాసంవత్సరం నుండి విద్యార్థుల సంఖ్య తగ్గకుండా ఇప్పుడు ఉన్న విద్యార్థుల సంఖ్యలో 10% అదనంగా పెరగాలని, దీనికోసం అంగన్వాడీలలో ఉన్న ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థులను మీ అందుబాటులో ఉన్న ,ప్రాథమిక పాఠశాలలో తప్పకుండా చేర్చాలని, అదేవిధంగా ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులను దగ్గర్లో ఉన్న ఉన్నత పాఠశాలలో చేర్పించాలని, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో అమలులో ఉన్న పథకాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు, ఈ ప్రక్రియను 20వ తేదీ లోగా పూర్తి చేసి, 21 నుండి పాఠశాల చివరి పని దినోత్సవం వరకు అంటే చివరి మూడు రోజులు కొత్తగా చేరిన విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో క్లాసులు నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల పట్ల ఆకర్షితులయ్యే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సూపర్వైజర్స్ అంగన్వాడీ టీచర్స్, వివిధ ఉపాధ్యాయ యూనియన్ నాయకులు పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరగటానికి విలువైన సూచనలు, సలహాలు తెలియజేశారు.





# ఈ - చెక్ " ఇతివృత్తంతో కార్యక్రమం"

**జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)**

స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెలలో " ఈ - చెక్ " ఇతివృత్తంతో కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. ప్రతినెలా మూడో శనివారం ప్రత్యేక ఇతివృత్తంతో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ నెల 19న చేపట్టే కార్యక్రమంపై అన్ని శాఖల జిల్లా అధికారులతో గురువారం ప్రకాశం భవనంలో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలలోనూ, ప్రజల వద్ద ఉన్న ఈ-వ్యర్థాలను రీసైక్లింగ్ చేసే విధానము, నిర్వహణపై అవగాహన కల్పించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రీసైక్లింగ్ కేంద్రాలకు వీటిని తరలించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి. చిన ఓబులేసు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యం

## ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్














(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 17)


శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్. మార్కాపురం పట్టణం పూర్తి స్థాయిలో తనిఖీలను స్వయంగా పర్యవేక్షణ చేశారు. ప్రకాశం జిల్లా ఎస్పీ తనిఖీలో భాగంగా ప్రత్యేక పోలీసు బలగాలు, డ్రోన్ కెమెరాలు, డాగ్ స్క్వాడ్ లతో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఎవరైనా నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు, శాంతియుత వాతావరణానికి విఘాతం కలిగించేలా అల్లర్లు, గొడవలను ప్రేరేపితం చేసి అశాంతిని సృష్టిస్తే ఉపేక్షించేది లేదన్నారు. జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు, అసాంఘిక శక్తుల కదలికలను నిరోధించేందుకు నేర సమీక్షా సమావేశం అనంతరం మార్కాపురం పట్టణం నందు మొత్తం 28 ప్రదేశాలలో ప్రకాశం జిల్లాకు చెందిన 155 మంది పోలీసు అధికారులు, 600 సిబ్బందితో కలసి, ప్రత్యేక పోలీస్ బలగాలు స్పెషల్ పార్టీ, స్వాట్ టీం, 30 డ్రోన్ కెమెరాలు, డాగ్ స్క్వాడ్ బృందాలు విస్తృతమైన తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ ప్రత్యేక తనిఖీల్లో భాగంగా పట్టణంలోని ముఖ్యమైన కూడళ్లలో, రహదారులపై వాహనాలు, పలు ఇళ్లల్లో, శివారు ప్రాంతాల్లో, పాత నేరస్తుల ఇళ్లలలో, చెడు నడతకలిగిన వారు, గంజాయి అక్రమ రవాణా, క్రికెట్ బెట్టింగ్ యాప్స్, కిరాణా షాప్ లలో, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు మరియు అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను విచారించారు. ఈ తనిఖీలో ప్రధాన ప్రదేశలలో వాహన తనిఖీలు చేసి సరైన రికార్డు, డ్రైవింగ్ లైసెన్స్ లేని మోటార్ సైకిళ్లు మరియు ఇతర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మోటార్ సైకిళ్ళుకు సంబంధించి సర్టిఫికెట్ ఆఫ్ రిజిస్ట్రేషన్, నెంబర్ ప్లేటు సరిగా లేకపోవడం, ఇన్సూరెన్స్ లేకపోవడం, వాహనం నడిపే వ్యక్తి కి డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం వంటి వివిధ రకాల వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీలో రికార్డులు సరిగా లేని పలు మోటార్ సైకిల్ మరియు ఇతర వాహనాలను స్వాధీనం చేసుకున్నవాటిని సంబంధిత పోలీసు స్టేషన్లకు తరలించారు. లాడ్జీలను, డార్మేట్స్ తనిఖీ చేసి,కొత్త వ్యక్తుల యొక్క వివరాలు ఆరా తీసి అనుమానిత వ్యక్తులని ప్రశ్నిస్తూ ఎటువంటి నేరాలు జరగకుండా జిల్లా పోలీసులు పటిష్టమైన నేర నియంత్రణ చర్యలు చేపడుతున్నారు. పోలీస్ అధికారులు చెడునడత గల వారి యొక్క జీవనాధారం మరియు ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన యెడల చట్టాన్ని అతిక్రమించి దౌర్జన్యాలు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా మరియు ప్రజల యొక్క భద్రతను కల్పించుటకు ఈ తనిఖీలు నిర్వహించడం జరిగిందని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడమే ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ తనిఖీల్లో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరుతున్నామన్నారు. ఈ తనిఖీల్లో ముఖ్య ఉద్దేశ్యం అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాలు ప్రవేశించకుండా నిరోధించటానికి, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను అడ్డుకోవడం, నేరస్తులను గుర్తించడం, పట్టుకోవడమని, వాహనాల తనిఖీల ద్వారా సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించడం మరియు తగు చర్యలు తీసుకోవడం, ప్రజల్లో భద్రతా భావాన్ని పొందించడమన్నారు. అదే విధంగా మార్కాపురం పట్టణం బాగా విస్తరించటం వలన అసాంఘిక కార్యకలాపాలు,మట్కా, క్రికెట్ బెట్టింగ్, గంజాయి వంటిపై జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్ట్యా సారించి మార్కాపురం పట్టణం మొత్తం జల్లెడ పట్టి ఈ తనిఖీలు నిర్వహించటం జరిగిందని, ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీలు రానున్న రోజుల్లో కూడా కొనసాగుతాయని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజల భద్రత, నేర నియంత్రణ దృష్ట్యా ఈ తనిఖీలు నిర్వహించామని, చట్ట వ్యతిరేక పనులకు, దొంగతనాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అపరిచిత వ్యక్తుల సంచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఏదైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100/112 తెలియజేయాలని అక్కడి ప్రజలను కోరారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, డిఎస్పీలు శ్రీనివాసరావు, లక్ష్మి నారాయణ, సాయి ఈశ్వర్ యశ్వంత్, నాగరాజు, రమణ కుమార్, శ్రీనివాసరావు, ఎస్బీ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర,సీఐలు సుబ్బారావు, బీమా నాయక్, శ్రీకాంత్ బాబు, మల్లికార్జున, రామకోటయ్య, సురేష్, ప్రభాకర్, నాగరాజు, రామారావు, సోమశేఖర్, శ్రీనివాసరావు, అజయ్ కుమార్, హాజరత్తయ్య, ఖాజావలి, సుబ్బారావు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 17)

కందుకూరు పట్టణం ఎస్ వి ఎస్ కళ్యాణ మండపంలో బుధవారం రాత్రి జరుగుమల్లి మండలం, ఎడ్లూరుపాడు గ్రామానికి చెందిన చింతగుంపల వెంకట రమణయ్య కుమార్తె సౌమ్య, నాగ వెంకట సాయి మణికంఠ ల వివాహ కార్యక్రమానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.







# టీటీడీ గో మరణాలపై కరుణాకర రెడ్డి అసత్య ప్రచారం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 17)

### మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర
### గోవుల సహజ మరణాలపై అసత్య ప్రచారాలు చేస్తూ
### టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించే వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి
### ఆంధ్రప్రదేశ్ టూరిజం పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్
### డాక్టర్ నూకసాని బాలాజీ

తిరుమల తిరుపతి దేవస్థానం గో మరణాలపై అసత్య ప్రచారం తగదని, భూమన కరుణాకరరెడ్డి మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ టూరిజం పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. 'అదో నల్లరాయి.. దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ' గతంలో వెంకటేశ్వరస్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకర్ రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారని ఆరోపించారు. అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ నేడు కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవమన్నారు. గోశాలలోని ఆవులు వృద్ధాప్యం, డెలివరీ సమయంలో, వ్యాధులతో నెలకు సగటున 10 ఆవుల వరకు మృత్యువాత పడుతుంటాయని, ఇవి గత అయిదేళ్ల గణాంకాలు చూస్తే స్పష్టమవుతుందన్నారు. కరుణాకర రెడ్డి ప్రెస్ మీట్ లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కాదని, ఎక్కడివో.. వాటిని అడ్డుపెట్టుకుని టీటీడీ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గోసంరక్షణ శాలపై తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక దృష్టి పెట్టడంతోపాటు గోవుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపై క్రమం తప్పకుండా సమీక్షించడం జరుగుతుందన్నారు. టీటీడీ గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణను సక్రమంగా చూసుకుంటుంటే టీటీడీ పట్టించుకోవడం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. గోశాలలోని 2,668 ఆవులకు జియో ట్యాగ్ చేసి ప్రతిరోజూ పర్యవేక్షించడం జరుగుతుంటే ఆవులకు జియోట్యాగ్ తీసేశారంటూ విష ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గోశాలను గత ప్రభుత్వ హయాంతో పోల్చుకుంటే ఇప్పుడు అధునాతన సదుపాయాలు ఏర్పాటు చేయడంతోపాటు ప్రతిరోజూ శుభ్రపరచడం, బ్లీచింగ్ చేయడం జరుగుతోందన్నారు. గోశాలను సందర్శించిన భక్తులు సైతం సంతృప్తి వ్యక్తం చేస్తుంటే ఇక్కడ పరిశుభ్రత లేదంటూ తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. సహజ మరణం పొందిన ఆవులకు పోస్టుమార్టం చేయడం ఏ ప్రభుత్వ హయాంలోనూ జరగలేదని, ఏద్కైనా ప్రమాదంతోగానీ, అనుమానాస్పదంతో జరిగితే తప్పనిసరిగా పోస్టుమార్టం చేయడం జరుగుతుందన్నారు. జనన, మరణాల రిజిష్టరును గోసంరక్షణ శాలలో ప్రతిరోజూ క్రమం తప్పకుండా నమోదు చేస్తున్న విషయం తెలిసికూడా దురుద్దేశపూర్వకంగా రిజిష్టరులో నమోదు చేయడం లేదంటూ వ్యవస్థపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. లేగదూడలను పసిబిడ్డలుగా భావిస్తూ గోశాల సిబ్బంది సేవలందిస్తున్నారని అన్నారు. కానీ నేను నాస్తికుడినని స్వయంగా కరుణాకరరెడ్డి ప్రకటించుకున్న విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. వెంకటేశ్వరస్వామిదేముంది ఒక నల్ల రాయి దానిని పెకిలించేస్తానంటూ గతంలో ప్రకటించలేదా? అని నిలదీశారు. కరుణాకర్ రెడ్డి టీటీడీ ఛైర్మన్ గా పనిచేసిన సమయంలో ప్లాస్మా టీవీల కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, టిక్కెట్లు అమ్ముకోవడం, డాలర్లు మాయం చేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడలేదా? అంటూ మండిపడ్డారు. తిరుపతి కొండపై అన్యమత ప్రచారాన్ని ప్రోత్సహించింది, ఏడుకొండలను 5 కొడలుగా మార్చి కుట్ర చేసింది, టీటీడీని కూడా ప్రైవేట్ లిమిటెడ్ గా మార్చే చర్యలకు పాల్పడినది కరుణాకర్ రెడ్డి కాదా అంటూ మండిపడ్డారు. మత విద్వేషాలు రెచ్చగొడుతున్నందుకు, టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్నందుకు కరుణాకర్‌రెడ్డిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## యచకులకు గొడుగులను దానం చేసిన బండ్రెడ్డి రజని





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఏప్రిల్ 17)

పట్టణంలోని స్థానిక సాయి బాబా దేవాలయం దగ్గర ఉండేటువంటి యచకులకు బండ్రెడ్డి రజని తన ఉదార స్వభావంతో గొడుగులు, మజ్జిగ ప్యాకెట్లు దానం చేసి సమజా సేవకురాలిగా నిలిచారు. రజని మాట్లాడుతూ.. ఎండలు ఎక్కువ ఉన్నందున వీలైనంత వరకు నిడపట్టునే ఉండాలని, మంచినీరు మజ్జిగ ఎక్కువగా సేవించాలని, వృద్ధులు ఇంకా జాగ్రత్తగా ఉండాలని ఆ సాయినాధుని ఆశిశులు అందరికి ఉండాలని కోరుకుంటున్నానని బండ్రెడ్డి రజని అన్నారు.

## కారులో గ్యాంగ్‌తో వచ్చి దొంగతనాలు

### ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్న ఎస్ఐ పి చౌడయ్య



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఏప్రిల్ 17)

ఇటీవల పామూరు, పొదిలి, మండలంలోని పోరుమా మిల్లంపల్లె గ్రామంలో ఒక గ్యాంగ్ తెలుగు స్విఫ్ట్ డిజైర్ కారులో వచ్చి ఊరి చివర తాళాలు వేసి ఉన్న ఇంటి తాళాలు పగులగొట్టి బంగారం, విలువైన వస్తువులను చోరీ చేసుకొని వెళుతున్నారని యర్రగొండపాలెం ఎస్ఐ పి.చౌడయ్య తెలిపారు.యర్రగొండపాలెం మండలంలోని పరిసరాల గ్రామాల వారు ఎవరైనా ఏదైనా అత్యవసర పనుల నిమిత్తం ఇళ్లకు తాళాలు వేసి వేరే ఊర్లకు వెళుతుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారి ఇళ్లపై నిఘా పెట్టి వీలైతే ఆ ఇళ్లకు మానిటరింగ్ సిస్టం కెమెరాను అమర్చడం జరుగుతుందన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు మీ ప్రాంతాలలో సంచరిస్తుంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## సీజనల్ వ్యాధుల గురించి చర్యలు చేపట్టాలి





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 17)

పొదిలి మండలం ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఏలూరు గ్రామంలో ధర్మవరపు సుబ్బారెడ్డి 68 సంవత్సరాలు అను వ్యక్తి ఆయన కొంత కాలంగా అనేక సమస్యలతో బాధపడుతున్నట్లుగా వారి బంధువులు తెలిపారు. అతను శనివారం మరణిం చారు. గురువారం జిల్లా మలేరియా అధికారి మధు సూదన్‌రావు వారి సిబ్బంది ఏలూరు గ్రామాన్ని సందర్శించి చనిపోయిన వ్యక్తి వివరాలు తెలుసుకుని గ్రామంలో పారిశుధ్య కార్యక్రమం, ఫ్రైడే డ్రైడే, వెక్టార్ కంట్రోల్,ఫీవర్ సర్వే, సీజనల్ వ్యాధుల గూర్చి తగుచర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ సుగుణ కుమార్, మెడికల్ స్టాఫ్, శ్రీనివాస రెడ్డి, కరీం, రాజకుమారి, అంకమ్మ, పుల్లారావు, ఆశాలు వెంకటరత్నం, కోటేశ్వరమ్మ, పంచాయతీ సెక్రటరీ, జి రజని సర్పంచ్, టి.సింగయ్య, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ ఛార్జీలు పెంచలేదు


# ఉయ్యూరులో 33/11 కేవీ సబ్ స్టేషన్ ను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

**సాక్షిలో విద్యుత్ బిల్లులు పెరిగినట్లు అసత్య ప్రచారం చేస్తున్నారు**

**వైసీపీ పెంచిన విద్యుత్ ఛార్జీలే ప్రజలపై పెనుభారంగా మారాయి**

**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎలాంటి చార్జీలు పెంచలేదులి**

**రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**







(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 17)
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ ఛార్జీలు పెంచలేదని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్నంత వరకు విద్యుత్ చార్జీలను తగ్గించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది గాని, విద్యుత్ ఛార్జీలను పెంచే ప్రసక్తి లేదని పేర్కొన్నారు. వైసీపీ అధికారిక పత్రిక సాక్షి కూటమి ప్రభుత్వం పై బురద జల్లే విధంగా విద్యుత్ చార్జీల విషయంలో అసత్య ప్రచారం చేస్తుందని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పెంచిన విద్యుత్ చార్జీలనే ప్రజలు నేటికీ పెను భారంగా మోస్తున్నారని మంత్రి వివరించారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం లోని ఉయ్యూరులోని టిడ్కో గృహ సముదాయంలో కొత్తగా ఏర్పాటు చేసిన 33 /11 కెవి సబ్ స్టేషన్ ను మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తో పాటు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ రాష్ట్ర ప్రజానీకానికి నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు కొత్త సబ్ స్టేషన్ లను అందుబాటులోకి తీసుకొని వస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో పారిశ్రామిక అవసరాలకు, పోర్ట్ పనులకు అనుకూలంగా విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్ శాఖ తగు చర్యలను తీసుకుంటుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో 132 కెవి సబ్ స్టేషన్ ను నిర్మించేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేసి పూర్తి స్థాయిలో రిపోర్ట్ ఇవ్వాలని మంత్రి గొట్టిపాటి అధికారులను ఆదేశించారు. పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశించారు. ఈ రెండు పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుంటే అన్నదాతలకు పగటిపూటే నిరంతరాయ విద్యుత్ అందించే అవకాశం ఉంటుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. పీఎం సూర్య ఘర్ ద్వారా విద్యుత్ వినియోగదారులు విద్యుత్ చార్జీలను తగ్గించుకోవడంతో పాటు వినియోగదారుడే, ఉత్పత్తిదారునిగా మారవచ్చని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. కొంతమంది వైసిపి నాయకులు పనిగట్టుకుని మరి ప్రభుత్వంపై బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పినా కానీ ఆ పార్టీ నాయకుల తీరు మారలేదని మంత్రి గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తుంటే, ఉన్న పెన్షన్లను తొలగిస్తున్నట్లు అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతుందని స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీకి ఆంధ్రప్రదేశ్ అనుకూల ప్రాంతమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ గ్రీన్ ఎనర్జీలో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో ఉంచితే, తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీలో పెట్టుబడిదారులను భయపెట్టి రాష్ట్రం నుంచి తరిమేసినట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరించారు. అయితే కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్టుబడిదారుల్లో విశ్వాసం నింపి పెట్టుబడులను ఆకర్షిస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి రాయలసీమ తర్వాత ప్రకాశం జిల్లా అత్యంత అందమైన ప్రదేశంగా మారిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు.


## వైభవంగా ప్రారంభమైన మదమంచిపాడు శ్రీ వీరాంజనేయ స్వామి తిరునాళ్లు

**స్వామికి చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, లీలావతి దంపతుల పూజలు**









**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 17)**
వినుకొండ నియోజకవర్గంలోని మదమంచిపాడులో శ్రీ మదమంచిపాటి వీరాంజనేయ స్వామి వారి తిరునాళ్లు ఏటాలానే ఏప్రిల్ 17వ తేదీన వేలాదిమంది భక్తుల సమక్షంలో అత్యంత ఘనంగా, వైభవంగా ప్రారంభం అయ్యాయి. ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఆయన సతీమణి, శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో వారు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ మదమంచిపాడు శ్రీ వీరాంజనేయ స్వామి తిరునాళ్లు ఏటా భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందిం చారు. ఇలాంటి కార్యక్రమాలు స్థానిక సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ, భక్తులకు ఆధ్యాత్మిక శాంతిని అందిస్తాయన్నారు. తిరునాళ్లలో పాల్గొన్న ఆర్యవైశ్య ప్రముఖులు, స్థానిక నాయకులు, భక్తులందరికీ అభినందనలు తెలిపారు. మరీ ముఖ్యంగా ఆర్యవైశ్య సత్రంలో ఏటా వేలాదిమంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. అన్నదానం, దేవాలయ నిర్మాణాలు వంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండడం వారి సేవాభావానికి నిదర్శనం అన్నారు. వీరాంజనేయ స్వామివారి తిరునాళ్లకు వచ్చ్ భక్తులందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సమృద్ధిని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు శ్రీ మక్కెన మల్లికార్జున రావు, స్థానిక నాయకులు, అధికారులు, అనేక మంది భక్తులు పాల్గొన్నారు.

## పేద పిల్లలకు విద్యను అందించడం శివశక్తి సంకల్పం

**ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**

**పేద విద్యార్థులను శివశక్తి ఫౌండేషన్ ఆదుకుంటుంది - లీలావతి**









**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 17)**
విద్యలో ప్రతిభ కనబరుస్తున్న పేద విద్యార్థులకు ఉన్నత చదువును అందించే సంకల్పంతో శివశక్తి ఫౌండేషన్ ముందుకు సాగటం అభినందనీయమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. గురువారం స్థానిక ఫౌండేషన్ కార్యాలయంలో చీఫ్ విప్ సతీమణి, ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి అధ్యక్షతన మెప్మా ఆర్పీల సమావేశం జరిగింది. చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్పీ మహిళలకు ఏర్పాటుచేసిన చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్నివిధాలా అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో సిఎం చంద్రబాబు అనేక ప్రోత్సాహకాలను అందిస్తున్నారని, కోట్లాదిమంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఎన్డీఏ ప్రభుత్వానికి సహకారం అందించాలని కోరారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందని, పేద విద్యార్థులకు ఉన్నత చదువుకై సహాయం చేయడంలో లీలావతి ప్రత్యేక దృష్టి సాధించాలని ఆయన సూచించారు. ఫౌండేషన్ చైర్మన్ లీలావతి మాట్లాడుతూ విద్యలో ప్రతి పని కనబరిచి రాణించే పేద విద్యార్థులకు ఫౌండేషన్ సహాయ సహకారాలు అందించి అండగా నిలుస్తుందన్నారు. పేద కుటుంబాలు పడుతున్న ఇబ్బందులను తమ దృష్టికి తీసుకొస్తే శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. తక్కువ జీతంతో కష్టపడి పనిచేస్తున్న మెప్మా ఆర్పీ మహిళలు ధైర్యంగా ఉండాలని, మీ పిల్లలకు మంచి విద్యను అందించి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని, ఉన్నత విద్యకై ఫౌండేషన్ తగిన సాయం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, నరసరావుపేట ఆర్డీవో మధులత మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, క్లస్టర్ ఇంచార్జ్ పివి సురేష్ బాబు, మెప్మా ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.